These are the constitutional involvements. I would like to know under what provision this procedure has been adopted. Secondly, the constitutional obligation. Since it is the joint and several responsibility, the Chief Minister also should resign. The third aspect is since he is a party to the dispute, he cannot sit on judgement. There should be some third person. In the meanwhile certainly, he could make some interim arrangement by asking one of his colleagues to be the Chief Minister and once he is exonerated of the charges, jolly well as a hero of the masses he could adorn the position of Chief Minister as a man who has really brought some good traditions. Without plausible and sufficient and satisfactory explanation of all these things from the Chief Minister, otherwise, he certainly lives in suspicion in the minds of the people, the intelligentia, the youth and everybody. He should vindicate his position and show that that this was done more redeeming his pledge.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్ష, భారతదేశ రాజకీయ రంగములో అవినీతి అనేది అల్లుకొని పోయింది. ఈ సందర్భములో ఇప్పుడు కేసు ఏ దైతేవుందో అది హర్షించ తగిన పరిణామం తప్ప, వ్యతిరేకించవలసింది కాదని నా అభిప్రాయం. ముఖ్యమంత్రి గారు తాను పెట్టుకొన్న మంత్రివర్గములోనివారు ఏ పనులు చేసినా కూడా దానికి బాధ్యత వహించవలసింది తానే కనుక, తానుచేసింది, యే విధమైన కలుషితమైన భావన కలుగజేయడానికి వీలులేదని ఆలోచించడం తప్ప ఏమీలేదు. పోతే అది చట్ట సమ్మతమైయిందా లేదా అని ఆలోచిస్తే, తాను నియమించిన మంత్రివర్యులు తప్పు

చేస్తున్నారని తన దృష్టికి ఎచ్చినప్పుడు దాన్ని కన్‌ఫర్మ్ చేయటానికి తీసుకొన్న చర్య తప్ప చట్టాన్ని ఒప్పించడానికి 'ఆఫ్టరాల్' అనేదికాదు.

ఇప్పుడు కార్మికమంత్రిగారు చేసిన పని వాస్తవము అఫ్టరాల్ కాదా అని ముఖ్య మంత్రిగారు యీ విధంగా చర్య తీసుకోవడం జరిగింది. అది ప్రజలముందు ఉన్నది. ఇటువంటి సంఘటన జరగడం యీ భారతదేశ రాజకీయ రంగంలోనే చరిత్రాత్మకమైన నది. ఎందుకు చరిత్రాత్మకమైనది అన్నానంటే యింతవరకు చాలామంది ముఖ్యమంత్రు లమీద మంత్రులమీద ఆరోపణలు ఎచ్చిన సంఘటనలు ఉన్నాయి. వాటిని అప్పటి ప్రభుత్వాలు కప్పిపుచ్చడానికి ప్రయత్నాలు చేసాయే తప్ప వాస్తవాలు ఏమిటో ప్రజల దృష్టికి తీసుకురావడానికి ఏ చర్య తీసుకోలేదు. మంత్రులమీద ఆరోపణలు వస్తే ఏవో కమిషన్స్ వేసి కొంతకాలం గడిచిన తరువాత అవి నిరుపయోగమై వారిమీద కేసులు విత్‌డ్రా చేసుకున్నాయి తప్ప వాస్తవాలు ప్రజల దృష్టికి తీసుకురాలేదు. వాస్తవాలు తెలిసిన తరువాత మంత్రిమండలినుంచి ఒక మంత్రిని తొలగించే అధికారం ముఖ్య మంత్రికి ఉంది. ప్రజాస్వామ్యంలో యీ రోజు యీ కరప్షన్ అరికట్టడానికి ఏ లీడు నైనా శిక్షించాలి తప్ప ఏదో చట్టాన్ని అడ్డం పెట్టుకొని దాచాలని చూడరాడదు. ఈ సందర్భంలో మరొకవాదము ఏమిటంటే యీ మంత్రిని తొలగించడం సమంజసం కాదంటున్నారు. కాని దీనికి సంబంధించిన మంత్రిగారు యిక్కడలేరు. వారు అటు వంటివి ఏమైనా ఉంటే రుజువుచేసుకోవడానికి అవకాశం వుంది. ఇప్పుడు ప్రజలుచూడా యిప్పుడు గమనిస్తూనే ఉన్నారు. ప్రజల హృదయాలలో వాస్తవాలు ఏమిటో అవి నిలిచిపోతాయి. అందుపల్ల ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్య సమర్థనీయమని, మంత్రిదగ్గర నుంచి భ్రష్టాసీవరకూ యీ విషయంలో ఒకటేనని మా పార్టి తరపున నా అభిప్రాయాన్ని తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్ష, ఇప్పుడు మంత్రిమండలి నుంచి ఒక మంత్రిని భర్తరఫ్ అయినాడు కాబట్టి విషయం చాలా తీవ్రమైనది. ఈ సంఘటన నలో రెండు యాస్‌పెక్టులు చూడాలి. టెక్నికల్‌గా అది పరిపాలనకు సంబంధించినది. రెండవది మోరల్‌గా యీ అవిసీతిని తొలగించే విధంగా చూడాలి. రాజ్యాంగము ప్రకా రంగా అధికారంతో వున్న ముఖ్యమంత్రి ఏ మంత్రిని అయినా కారణం చెప్పినా, చెప్పకపోయినా అతనిని మంత్రిపదవినుంచి తొలగించవచ్చును. కాని మామూలుగా ఆ విధంగా మంత్రిని తొలగిస్తే గొడవ ఉండేది కాదు. ముఖ్యమంత్రిగారికి అనుమానం వచ్చింది కనుక రామచంద్రరావుగారిని బర్తరఫ్ చేయడంలో పొరపాటు లేదు. కాని 16వ తేదీన యీ ట్రాప్ చేసిన తరువాత ముఖ్యమంత్రి గారిని రామచంద్రరావుగారు కలిసిన తరువాత ఆ విషయాలు పేపర్లలో వచ్చిన తర్వాత మంత్రిపదవి రద్దుచేస్తారు. శాసనసభా సమావేశము జరుపుతున్నపుడు ఆ విషయం ప్రకటించకుండా ముఖ్య

మంత్రిగారు వైఫల్యం పొందారు. శాసనసభకు విషయాలు తెలుపకుండా ముఖ్యమంత్రి గారు తమ నిర్ణయాన్ని చాలా క్లుప్తంగా చెప్పారు. కాని జరిగిన యీవెంట్సు ఏమిటో చెప్పలేదు. ఇక్కడ సభ్యులు ఒక పాయింటు రైజ్ చేసారు. అదేమంటే పోలీసు అధికారులు పోయి మంత్రులను యీ విధంగా పట్టుకోవచ్చా అని అన్నారు. ఆ విషయం అనుభజ్ఞులైన లా పండిట్స్ ఆలోచన చేసి చెప్పాలి. ఇంత విషయం జరిగిన తరువాత సమాచేశము జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున అధికార పూర్వక ప్రకటన చేయకపోవడం, అగ్రివ్ పార్టీ తన విషయం పత్రికలవారితో కలిసి చెప్పిన తరువాత ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా యీ చర్య తీసుకోవలసి వచ్చింది అనే భావం కలిగింది. If the Minister had not chosen to go to the press and talked about the issue, it would have been different. అందువల్ల ముఖ్యమంత్రిగారు ఏమి చేసారో అనే అనుమానం కలుగుతోంది. ఈ ట్రాపింగ్ జరిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు గవర్నర్తో కన్సల్ట్ జేసి మంత్రి గారిని తొలగించాలి. అందువల్లనే యీ సంఘటన చర్చకు వచ్చింది. మంత్రిగారిని పోలీసు అధికారి పట్టుకోవడమనే సమస్యను యిపుడు యీ చర్చకు ముడిపెట్టకుండా ప్రభుత్వం అవినీతిని తొలగించాలనే పట్టుదలతో యీ పనిని చేసింది కాబట్టి దానిని తప్పుగా చిత్రించకూడదు. యీ సమస్యను పరిష్కారం చేయడంకోసము అది ఉపయోగపడకూడదు. జరిగిన విషయంలో బేధాభిప్రాయం ఉండవచ్చును కాని మంత్రి మండలినుంచి మంత్రిని ఏలా తొలగించారనేది సమస్యకాదు. మా పార్టీ సభ్యులు నరేంద్ర గారు యిక్కడ శాసన సభలో భూ ఆక్రమణ చేసినవారిని కాబినెట్లో తీసుకున్నారని అన్నప్పుడు హకట్ పల్లిలో పంచాయతీ సమితి డబ్బును దుర్వినియోగం చేసారని చెప్పినపుడు,రాజశేఖరరెడ్డిగారు తాపునిరెడ్డిగారిపైన రవాణామంత్రి సత్యనారాయణగారిపైన లంచగొండి ఆరోపణలు చేసినపుడు వారిపైన విచారణ జరిగించలేదు. అలా చేయక పోవడంవల్లనే యీ తీసుకున్న చర్చ యిపుడు తప్పు అని కూడా నిప్పకూడదు. వారి మీద కూడా యాక్షన్ తీసుకోడానికి చర్యలు ముఖ్యమంత్రిగారు అపుడే తీసుకొనివుండే బాగుండేది.

We still belive and we will pursue in educationg the people that there is every necessity that allegtions are enquired into and bring the truth to the public of Andhra Pradesh.

అందువల్ల యీ విషయంలో బేధాభిప్రాయం లేదు. కాని మంత్రిపట్ల తీసుకున్న నిర్ణయానికి వాటిని ఎలా తీసారనే వాదనను డైల్యూట్ చేసి వాదనలు చేయకూడదు. ఈ సంఘటన జరిగిననాడే ముఖ్యమంత్రి సభకు తెలియజేస్తే బాగుండేదనే వాదము తప్ప వేరే చర్చ అనవసరం. తరువాత యిక్కడ ప్రతిపక్ష నాయకులు చెప్పే విషయం చెప్పారు. అది ప్రజాస్వామ్యంలో చేపినది అసాధారణమైన విషయం అన్నారు. ప్రజాస్వామ్యంలో యిట్లా చేయడం ఘోరపాటు కాదు. కర్నాటకలో ఒక సభ్యుడుమీద

చేసిన టేప్ రికార్డుల్లో లక్ష్మీ వాదము చెలరేగినది. ఈ విషయం కోర్టులో తేలవలసి ఉంది. కాని యిక్కడ వివాదం టేప్ ఎందుకు చేసారు అనేది కాదు. మనలో నిజాయితీ ఉంటే కల్మషం లేకుండా ఉంటే ఎందుకూ భయపడవలసిన అవసరం లేదు. ఎవరైనా భయపడవలసిన అవసరం ఉందా ? Any Minister even Chief Minister, wh should they fear for this ? గౌరవం ఏమి అవుతుంది? ప్రతిష్ఠపట్ల సమ్మక ఏమి అవుతుంది అనేది చర్చించవలసిన అవసరం వుంది. న్యాయశాస్త్ర నిపుణుల సలహాలను తీసుకొనవలసిన అవసరం వుంది. అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ తీసుకొనవలసిన అవసరం వుంది. మొదట జరిగిన పొరపాటుకు కారణము ఏమిటో వాళ్ళు చెప్పవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :— I am happy that the Chief Minister himself came forward to make a statement, on this issue. I am hasten to add that I am surprised by the tone and tenor of the official statement. The statement shouid have contained the detailed references, circumstances under which the Chief Minister was convinced about the corrupt activities of the Minister who has been dismissed. It is not a private affair between the Chief Minister and the Minister nor it is an internal affair of the ruling party. It is a matter or urgent and paramount public importance. Therefore, the details of the episode must be referred to. I do not agree with the contention that the Labour Minister's affair stand on a different footing at all. There can be no discrimination whatever in regard to corruption between a Minister on the one hand or the Legislator for that matter or the Government employee on the other hand. In fact I have been saying in the beginning that the Telugu Desam Party Government has created a sort of strong terror in the hearts of the officials and the Chief Minister has not taken any steps to tone up the moral functioning of the non-officials. In this regard I had an occasion to point out the gross failure of the Government in taking action against the notorious scandals of cement and land grabbing. I would certainly urge upon the State Government to launch a crusade against non-officials also.

In regard to police officials being employed to lay a trap for Minister, I must say and confess my utter sense of ignorance and it is a matter for the Constitutional Pandits to ponder over as Mr. Naidu has pointed out. Whether these Tapes have been referred to Ramakrishna Studious is a fact, which needs to be elucidated by the Chief Minister; if it has been done so, I do agree with Mr. Madan Mohan that it wae wrong. Enlargement of the Tapes is not wrong but the reference of the Tapes to a Private Studio ts totally wrong. The same tapes should be reterred to Government Institution. Mr. Ramachandra Rao made a public disclosure. According

to the statement of Mr. Ramachandra Rao, the Chief Minister told that the matter was completely between him and the Labour Minister. If the matter had not been exposed by a local dialy resulting in making a statement by the Minister himself, I really wonder whether the Minister would have been dismissed at all. If the Chief Minister had been so prompt to take action against him on t6th itself, the affair would have been in a different angle. The action should have been taken on 16th itself, In the Press there was speculation whether the Minister could be relieved while the House was in session. There was no Constitutional contradiction against the dismissal of a Minister when the House was in Session. But it is necessary that an enquiry should be there in this affair. The enquiry cannot be initiated by a Government agency. The Chief Minister should order for a probe and there is nothing wrong and the Minister cannot be above the trap at all. Bat there must a Judicial Enquiry to determine the facts of the case; and to bring out the facts of the entire episode

If the Chief Minister hesitates to order an Judicial Enquiry into the episode, an impression right to wrong will be created in the minds of the people, that the Chief Minister has also had some thing to hide in the matter. I therefore request the Chief Minister to take the details of the episode and also come forward generously to order a Judicial Enquiry.

شری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب جو یہ مسئلہ اس وقت اسمبلی میں پیش ہوا ہے اسمیں یقیناً دو رائے نہیں ہوسکتی - اگر کرشن کے تعلق سے کوئی اقدام کئے ہیں تو میں سمجھتا ہوں کہ یہ چاہے اپوزیشن ہو یا رولنگ پارٹی کے آدمی ہو سب بھی چاہینگے کہ کرشن سختم ہو اسمیں دو رائے نہیں ہوسکتی - یہ مسئلہ اس وقت ہمارے سامنے ایشو بھی گمبھیر بن کر اٹھا ہے - ایک طرف کرشن کو ختم کرنے کیلئے جو اقدام کیا گیا دوسری طرف منسٹر صاحب یہ کہتے ہیں کہ یہ ایک سازش کے تحت میرے خلاف کیا گیا - تو یہ پھر مسئلہ الجھ کر آتا ہے کہ ایک پولیس آفیسر کو آتا اور تمام چیزوں کا حاصل کرنا جس سے ایک عجیب و غریب صورتحال پیدا ہوتی ہے - تو وہاں پر ٹیپ کا ذکر بھی کیا گیا تو اچھا ہوتا کہ اس ایوان کے اندر اس ٹیپ کو سنوایا جاتا تو ہم سب مطمئن ہوجاتے تو یہ معاملہ بھی صاف ہوجاتا - لیکن اس معاملہ کو ایسا الجھا دیا جارہا ہے - تو میں اس تعلق سے کہونگا کہ اس کی پوری انکوائری ہونی چاہیے - کہ یہ کس طریقہ سے ہوا صحیح کیا اور غلط کیا ہے - جہاں تک کرشن کا معاملہ ہے یقیناً ہم سب اسکی مذمت کرتے ہیں - یہاں پر منسٹر کو موجود ہونا چاہیے تھا انکو یہ حق ہے کہ وہ ایوان میں وہ اپنی صفائی پیش کریں - تاکہ حقیقت کیا ہے - اخبارات میں جو بیانات دے رہے ہیں جبکہ اسمبلی کا اجلاس چل رہا ہے اس وقت بھی اپنا بیان دے سکتے ہیں - کہ

శ్రీ పసంత నాగేశ్వరరావు :— అధ్యక్ష ! రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ఒక మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారు బర్తరఫ్ చేయమని గవర్నరుకు ఇచ్చినటువంటి పరిస్థితి, బర్తరఫ్ చేసిన దానిమీద ఇచ్చిన 329 నోటీసులో పాల్గొంటూ, దీనిలో రెండు విషయాలున్నాయని మనవి చేస్తున్నాను. మొట్టమొదట. అవినీతి పోరాటం జరిగినటువంటిది ఒకటి. బర్తరఫ్ చేస్తున్న విషయానికి రాకపోయి, ఎందుకు ? బర్తరఫ్ చేసేముందు ఇట్లాంటి కారణాలపైన శాసన సభకు ఎందుకు చెప్పలేదని ? 16వ తారీఖు తరువాత శాసనసభ ఎందుకనో 17, 18, 19వ తారీఖులలో లేదు. మొట్టమొదటగా తిరిగి 20వ తారీఖున శాసనసభ ప్రారంభం. ప్రారంభం కాగానే ముఖ్యమంత్రిగారు శాసన సభకు కారణాలు చెప్పారా అని నేను అడుగుతున్నాను. ఆ రకంగా చెప్పి ఉండాలని చెప్పి నేను స్పష్టం చేస్తున్నాను. ఏది ఏమైనా ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న అవినీతి పోరాటమునకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఆంధ్ర ప్రదేశ్ గౌరవం నేల నలుచెరగుల ఇవ్వాళ వ్యాపించింది అని చెప్పి, ప్రతిష్టను ఇనుమడింప చేసిందని చెప్పి చెబుతున్నాను. నమ్మో నమ్మో ఎవిష్యత్. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. భవిష్యత్తులో కూడా చేయలేరు. ఎల్లి టాలలు చేస్తే సరిపోదు. ఆ రోజున మీపైన మీ ముఖ్యమంత్రిగారిపైన ఎన్ని కమీషన్ న్యాయ విచారణలు వేసినా సిద్ధపడలేని మీరు ఇవ్వాళ 6 కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఏకైక నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు చేసిన చర్యను బలపరచలేక పోతున్నారని చెప్పి, ఇది దురదృష్టకరమైన విషయమని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ స్పీకర్ :— ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏముంది. మీరు కూర్చోండి. మీరు కంటిన్యూ చేయండి నాగేశ్వరరావుగారు.

శ్రీ పసంత నాగేశ్వరరావు :— అధ్యక్ష ! మదన్‌మోహన్‌గారు మాట్లాడుతున్నంతసేపు మేము అల్లరి చేయలేదు. వాళ్లవంతు ఇచ్చినప్పుడు మేము మాట్లాడడం లేదు. ఇప్పుడు వాళ్లు లేచి అల్లరి చేస్తున్నారు. .... అధ్యక్ష, ఈ పరిస్థితిలో, ఈ రాష్ట్ర ప్రభుత్వంయొక్క, ఈ ముఖ్యమంత్రిగారు ఇవ్వాళ వున్నటువంటి పరిస్థితిలో అవినీతి అనేటటువంటిది, ఏ స్థాయిలో జరిగినా, మంత్రులు కావివ్వండి, కుటుంబ సభ్యులు కావివ్వండి, తెలుగుదేశం పార్టీ సభ్యులను కావివ్వండి, ఇటువంటి చర్యను సహించలేరని, అధ్యక్ష నిన్నటివరకు ఇందిరా కాంగ్రెసు వాళ్లలోగాని, ప్రతిపక్షాలవాళ్లలో ఉన్నప్పుడు గాని ఇలాంటివి చేసిందా ? ఇవ్వాళ ఈ ప్రభుత్వం చేసిన దానిని అనవలసిన పనిలేదు అని చెప్పి మనవిచేస్తున్నాను.

Sri D. K. Samara Simha Reddy :— Point of order, Sir.

(No. 'No point of order' shouts from treasury benches)
(Interruptions)

* * * * * *

Mr. Speaker :— Will go through the records and expunge if there are any derogatory remarks. Now, you proceed.

Sri D. K. Samarasimha Reddy :— When a member is speaking and when a Member has raised a point of order, is it for the Chair to ask the Member to take his seat or for the other. Member who is speaking to ask the other Member to sit down ? We have been observing that on many occasions time and again Mr. Vasantha Nageswara Rao is trying to interrupt us whenever we are speaking. What business he has got ?

Mr. Speaker :— Members have no business to say so.

Sri P. Ramachandra Reddy :— My respectiful submission to members from b th sides is that this sort of interruption is very bad and as far as this issue is concerned, let us not waste some more time. The Speakers from both the sides have to speak and the Chief Minister has to answer the points raised by the Opposition Members. So, let us not waste time and let the Speakers not give their conclusive remarks. I appeal to Mr. Vasantha Nageswara Rao and others to be restrained. That is what I say.

శ్రీ వి. నాగేశ్వరరావు :— అధ్యక్షా, అంతకు ముందు కాంగ్రెస్ సభ్యులు తెలుగుదేశం ప్రభుత్వం ఇందిరా కాంగ్రెస్‌నో, ప్రతిపక్షాలనో వేధించి వాళ్ళను ఇబ్బంది పెడుతున్నారు, అని అంటున్నారు. ఈ పరిస్థితులలో తన స్వపక్షంలోని మంత్రి అయిన, తన కుటుంబ సభ్యులైనా. ఏవరైనా అవినీతికి పాల్పడిన దానిపై విచారణ చేయవలసిపుందని చెప్పి, మొట్టమొదటిసారిగా విచారణ చేయించి నటువంటి ఘనత భారతదేశ చరిత్రలో మన ముఖ్యమంత్రి అయిన ఎన్. టి. రామారావుగారికే దిక్కింది. ఈ చర్యపై వారు ప్రధముడని చెబుతున్నాను. గత ప్రభుత్వహయాంలో మంత్రివర్గ సభ్యులపైన అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. అటువంటివాళ్ళు ఇప్పుడు చర్చించడం సరికాదు. అవసరమయితే ప్రధానినో. ముఖ్యమంత్రినో. బ్లాక్‌మైల్ చేసిన సంఘటనలు కూడా మన అందరికి తెలుసు. కానీ అధికారులపైననే కాకుండా మన మంత్రివర్గ సీనియర్ సభ్యులపైన చర్యతీసుకోవడం అంటే ఇంతకన్న చిత్తశుద్ధి,నిజాయితీ చూడుకొన్న ప్రభుత్వం గతంలో లేదు. భవిష్యత్తులో ఎస్తుందనే విశ్వాసం కూడా ఎవరికీ లేదని చెబుతున్నాను. ఈ 16వ తారీఖున జరిగినటువంటి విషయాన్ని హౌస్‌లో చెప్పలేదని సభ్యులు చెప్పారు. ప్రొసీజర్‌లో పోలీసులను పంపడం

* * * * Expunged as ordered by the Chair.

అనేది చట్టప్రకారం కాదని చెప్పి కొన్ని ధర్మసందేహాలను కొందరు ప్రతిపక్ష నాయకులు వెలిబుచ్చారు. 16వ తేదీ రాత్రింబగళ్ళు జరిగిన తరువాత తిరిగి ఉదయం అసెంబ్లీ సమావేశం కావలసిన రోజే ప్రారంభమయింది. ముఖ్యమంత్రిగారు వెళ్ళి విషయాన్ని ఆలోచించి తమ ద్వారా ఇప్పుడు హౌస్‌కు తెలియజేశారు. అలాంటప్పుడు దీనిలో ఎక్కడా దాచేది లేదు. అదే పద్ధతిగా శ్రీ వేళ్ళ శ్రీయొక్క అంతులేని కేసుపైన, మహారాష్ట్ర హైకోర్టులో జరిగినటువంటి తీర్పు ప్రకారంగా ఎమ్. ఎల్. ఏ. గానీ, మంత్రిగానీ, పురోహితులైనాగానీ చట్టానికి అతీతులు కాదని ఇటీవల మహారాష్ట్ర కుంభకోణంలో బైటపడింది. ఈ విషయాలు కూడా దృష్టిలో పెట్టుకుని ఈవేళ అవినీతిని అంతమొందించే దృష్టిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య సక్రమమని గట్టిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష ఈవేళ పబ్లిక్ లైఫ్‌లో, అన్ని రంగాలలో కూడా అవినీతి చాలా ఎక్కువగా కనపడుతూ వుంది, దీనికి ప్రధానమైనటువంటి కారణం మనం లోతుగా ఆలోచిస్తే పొలిటికల్ అవినీతి దానికి ముఖ్యమైన కారణంగా భావిస్తూవున్నాం. అలానే ఈ కొత్త తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కూడా కొంత కాలం నుండి ప్రజలలో అనేక విచారకరమైన గుసగుసలు వినిపిస్తూనే వున్నాయి. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రామారావుగారు సాహసోపేతమైనటువంటి చర్య తీసుకున్నారు. ఇది అభినందించవలసిన విషయం. పొలిటికల్ నీడ్స్, లీగల్ ఫార్మలిటీస్, ఇవన్నీ కూడా మనం పెట్టుకున్నటువంటివే. మన లీగల్ ప్రొసీజర్ ప్రకారం ఒక రాజన్ మ్యాన్ తప్పుచేస్తే, లేకపోతే చదువులేని వారు తప్పుచేస్తే ఈనాడు ముఖ్యమంత్రిగారు తీసుకున్నటువంటి చర్య ద్వారా 'పనిష్‌మెంట్ ఇటీజ్' అనే అభిప్రాయం సామాన్య మానవులలో కనిపిస్తున్నది. ఐ.పి.సి. ప్రకారం లేదా క్రిమినల్ కోడ్ ప్రకారం ఒకరిని చంపితే ఉరిశిక్ష విధిస్తున్నాము. ఎందుకని ? తప్పు చేసినవాడు నరికిద్దుటుంటూడు, తప్పు చేయటోయేవాడు భయపడి చేయలేడు. అప్పుడే ప్రజలలో అలాంటి ప్రభుత్వంపైన అచంచలమైన విశ్వాసం, కలుగుతుంది. ఈనాడు ఒక మంత్రిపై రామారావుగారు చర్య తీసుకోవడం అనేటటువంటిది అందరు కూడా శ్లాఘించవలసిన, అభినందించవలసినటువంటి విషయం. ఇది ఇక్కడ నుంచే ప్రెసిడెంట్ రావాలని కోరుతున్నాను. మంత్రి చేస్తున్నాడు కాబట్టి క్రింది స్థాయిలో చేయడంలో ఏమివుంది : అనే అభిప్రాయం వుంది ప్రజలలో. మంత్రి చేస్తున్నాడో, లేదో తెలియదు కానీ, పైవారు చేస్తున్నారని మాత్రం ప్రజలలో ప్రచారం తారా స్థాయిలో జరుగుతున్నది. అవినీతి మంత్రులపై ప్రభుత్వం తగిన కఠిన చర్య తీసుకోవడం అవసరం అలానే పోలీస్ ఆఫీసర్‌ను వినియోగించడం చాలా అవసరం. మినిస్టర్‌కానీ పొరపాటుచేస్తే టాప్‌చేసికానీ ట్రాప్‌చేసికానీ అతనిని పట్టుకుంటారనే వుద్దేశ్యం వుంటే, మరొక పెద్ద వుద్యోగి కానీ, లేదా మరొక రాజకీయ నాయకుడుకానీ, మంత్రికానీ, ఆపని చేయడానికి సాహసించడు. అందుచేత నీతిగా దానిని

అంచేయవచ్చు. ఏ ఆఫీసరో మినిష్టర్‌మీద దాడి చేయవచ్చు. ఏ ఆఫీసరో మినిష్టర్‌మీద దాడి చేయవచ్చునని వస్తే దానిపైన నా అభిప్రాయం ఏమిటంటే With the consent or with the permission of the Chief Minister one can go and have his raids conducted on any body who is in position, Chief Minister as the Head of the whole state can take action against him. కానీ ఇదేదో చాలా తప్పుగా జరిగినట్టువంటిది కాదు. ఇంతకు ముందు 35 సంవత్సరాల క్రితం పల్లా భాయి పటేల్‌గారు మినిష్టర్ మీద రైడ్ చేయడం జరిగింది. అలానే అంతులే కేసు వుందన్నారు. అంతుకేసు చేస్తే అతని మీద ఏది వచ్చినా కూడ, ఏచర్య అయితే తీసుకుంటారో, పబ్లిక్‌మీద, ఎవరిమీద అయిన కూడ అలాంటి చర్యనే తీసుకుంటారు. అలాంటి చర్యే పోలీసు ఆఫీసరు తీసుకోవచ్చు. ఈ విధంగా మంచి సాంప్రదాయాన్ని ఈ వేళ సృష్టించడం జరిగింది. దీనివల్ల ఎవరికి కూడా నష్టం జరిగిందిలేదు. ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ చర్యవల్ల ముఖ్యమంత్రి గారివల్ల, ఈ ప్రభుత్వంవల్ల ప్రజలందరికి గౌరవాభిమానాలు పెరుగుతాయి.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ సమస్యపై తీసుకొన్న 11-(
చర్యను, వైఖరిని మా మార్క్సిస్ట్ పార్టీ సంపూర్ణంగా సమర్థిస్తున్నది. ఈ సందర్భంలో కొన్ని ప్రధానమైన విషయాలను మనవి చేయదలచుకొన్నాను. పోలీసు అధికారులను పంపి మంత్రుల దగ్గర రూప్ చేయడం మొదటిది. కాదు. గతములో కాంగ్రెస్ ప్రభుత్వాలలో అనేకం జరిగాయి. ఇంతకన్న తీవ్రమైనచర్య యిళ్లమీద రెయిడ్ చేశారు. రికార్డును సీజ్ చేశారు. అనేక రకమైన పోలీసు అధికారులను ఉపయోగించారు. ముఖ్యమంత్రిని చెదిరించటానికి కేంద్రములోని కాంగ్రెస్ నాయకులు ఉపయోగించుకొన్నారు. విచారణ కమీషన్స్ వేశారు. విచారణ కమీషన్స్‌లో జోక్యము చేసుకొని, వారిని లొంగదీసుకొని అవినీతిని తొక్కిపెట్టడం జరిగింది.

Sri A. Madan Mohan :— We have been listening to such type of speeches time and again. You have advised every Member to speak on the merits. That is why we have not made any provocative speeches. Mr. Omkar has been forcing me to speak. I have been put up with this type of allegation time and again. I would like to ask as to why he has been removed by his party? Similar charges have been made against him.

(Interruptions)

Mr. Speaker :— I request the Members not to make provocative speeches.

Sri M. Manik Rao (Tandur) :— Is this Vijayawada agreement that is going on ?

Sri M. Venkaiah Naidu :— In what way Vijayawada come into the picture ? To-day Manik Rao has come here after a long time.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వారు మాటమాటికి భజన అంటూ అమ్ముకు, అమ్మి కొడుకు భజన చేయడం వారికి అలవాటు. తతిమ్మావారికి ఆ అలవాటు లేదు. ఆ భజన వారు చేసువాలేగాని యిదేమిటిఁ

శ్రీ ఎన్. మదన్‌మోహన్ :— కనీసం మాకైనా భజనచేసే గౌరవం వుంది. కాని వీరు ఎవరికి భజన చేసేదిఁ

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రజలకు చేస్తున్నాం. అమ్మకొడుకుకో, ఆయన చెప్పులకోకాడు.

శ్రీ ఎం. ఓంకార్ :— మేము ఎవరికి భజన చేయడం లేదు, అవినీతిపైన ధ్వజం ఎత్తుతున్నాము, తప్పులు చేసేవారిపైన ధ్వజం ఎత్తుతున్నాం, అమ్మ భజన అక్కర్లేదు. అమ్మకొడుకు భజన అక్కర్లేదు, చెక్క-భజన అంతకన్నా అక్కర్లేదు రాజకీయ సమాజంలో అవినీతి చాలా తీవ్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులలో తగు రకమయిన చర్యలు తీసుకోవడం చాలా అవసరం. కాని తీసుకొంటున్న చర్యలు నిష్పాక్షికతతో జరుగుతున్నవి. సదుద్దేశ్యంతో జరుగుతున్నవనే నమ్మిక ప్రజలకు కలిగేవిధంగా ముఖ్యమంత్రిగారు వ్యవహరించవలసిన అవసరం వస్తున్నది. ఒక మంత్రిని ఒకరకంగా చూడడం, ఇంకొకరిని ఇంకొకరకంగా చూడడం, ఒక ప్రాంతము వారిని ఒకరకంగా చూస్తూ ఇంకో ప్రాంతమువారిని మరొకరకంగా చూస్తున్నారనే మాట రానివిధంగా మెలగ వలసిన బాధ్యత హెచ్చుగా వుందని మనవిచేస్తున్నాను. ఏమైనా ఒక సత్సంప్రదాయాన్ని నెలకొల్పారు. ఆ సంప్రదాయాన్ని మరింత పటిష్టవంతంగా అమలు జరపవలసిన అవసరం వుంది. ఆ విధంగా చేస్తేనే యిది సాధ్యము. గతములో కాంగ్రెస్ మంత్రులు, అధికారులమీద వచ్చిన ఆరోపణల విషయంలో కూడా విచారణ జరపాలని ప్రతిపక్షములో వున్న మేము అంటూ వుంటే ఈ రోజుపరకు ఈ ప్రభుత్వము పెడ చెవిని పెట్టింది. అట్లా పెట్టడంలో రాజకీయ దురుద్దేశ్యము వుందని ఆరోపించాము. రాజకీయ నాయకులు చేసిన అవినీతిని బయట పెడితే వారిబ్రతుకు కూడా బయటపడు తుందనే స్వార్థముతో గతములో మేము చేసిన ఆరోపణలమీద విచారణ పెట్టడంలేదు. అంటున్నాము. మేము గతంలో రెయిజ్ చేసిన ఆరోపణలు మంత్రులమీద గాని, విచారణ జరిపించాలి. లోకాయుక్త బిల్లును తీసుకువచ్చారు. అది జుడీషియల్‌కి సంబంధించిన వ్యవహారం. దానికి ఎపిడెన్స్ యాక్ట్, ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించిన ఐ. పి. సి. వర్తిస్తూవుంటాయి. ఒక మంత్రిని ట్రాప్ చేయడములో పోలీసు అధికారి పోషణము న్యాయసమ్మతమా కాదా అనేది వుంది. పూర్తిగా న్యాయ సమ్మతమే. మనము ఆమోదించిన లోకాయుక్త బిల్లులోనే వ్యక్తమౌతున్నది. తేడాలు లేనివిధంగా అనుసరించాలని కోరుతూ ఇప్పుడు తీసుకొన్న చర్యను మా పార్టీ బలపరుస్తున్నది. నన్ను యే చార్జెస్‌మీద మా పార్టీనుంచి తొలగించారా చెప్పాలని గౌరవ ప్రతిపక్షనాయకులు మదన

మోహన్‌గారు కోరితే ప్రెస్‌ద్వారా గాని, ఈ హౌస్‌లోగాని, నా ముఖతఃగాని చెప్పడానికి సిద్ధంగా వున్నాను. లంచగొండి తనం, అవినీతిపైన కాదని స్పష్టము చేయదలచు కొన్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈనాడు మనము చర్చిస్తున్న విషయంలో కొందరి గౌరవ సభ్యుల ఉపన్యాసాలను వింటూవుంటే యిస్యూను ఆల్‌రెడీ ప్రిజడ్జి చేసి తీర్పు చెబుతున్నారనే బాధ కలుగుతున్నది, మంత్రిగా వుంచాలా తీసివేయాలా అనేది ముఖ్యమంత్రిగారి యిష్టము. దాన్ని కాదనే హక్కు ఎవరికి లేదు. ముఖ్యమంత్రికి యిష్టమున్నవారిని పెట్టుకుంటారు. లేకపోతే తీసేస్తారు. ఎందుకు తీసివేసారనే విషయం వచ్చినపుడు అది వారివరకే పరిమితమై పుంటే వారి యిష్టము. ఆయన స్టేటు మెంటు యిస్తారు. పోతారు కాని ఈరోజున ఒక మంత్రిని తీసివేయడానికి ఒకట్రాప్ కారణమనేది ఈనాడు చర్చవయాంశముగా వుంది. వాస్తవాలు బహిర్గతమై వుండేది కాదు. కొన్ని పత్రికలు బహిర్గతం చేయడం వల్ల బయటకు వచ్చాయి. ఏ పరిణామ ఏవిధంగా పోయేదో అర్థం కాదని చెప్పక తప్పదు. 16వ తేదీనాడు యిది జరిగింది. ఆ రోజున మంత్రిగారు యిక్కడకు వచ్చి కూర్చొన్నారు. దానికి సంబంధించిన పోలీసు అధికారి కూడ యిక్కడకు వచ్చి కూర్చొన్నారు. వారిని నేను యిక్కడ చూశాను. ముఖ్యమంత్రిగారు యిక్కడకు వచ్చి కూర్చొన్నారు. ఆనాడు ఒక్క ముక్క కూడ బయటకు రాలేదు, మరునటి రోజున డక్కన్ క్రానికల్, ఆంధ్ర భూమిలో వచ్చిన తరువాత అయ్యో బయటికు వచ్చింది, ఏమైనా చేసుకోవాలనే ఉద్దేశ్యముతో ఆ మంత్రిగారు తన నిర్దోషిత్వమును బయటపెట్టుకొనాలనే ఉద్దేశముతో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టడంవల్ల, అంతవరకు ముఖ్యమంత్రిగారు, వారి పార్టీ శాసనసభ్యులు కొందరు చెప్పినట్లు, ఏ ఉద్దేశ్యముతో వారివరకే పరిమితం చేసుకోవాలని అనుకొన్నారో విడమర్చి చెప్పవలసిన అవసరం లేదు. గౌరవ సభ్యులు మంత్రిని ముందుగానే దోషిగా నిర్ధారణ చేస్తున్నారు. దోషిగా నిర్ధారణ చేయడానికి కొన్ని పద్ధతులు వున్నాయి. పరిమితులు వున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రోజున ముఖ్యమంత్రిగారు డి. ఐ. జి. ఇంక్వెలిజెన్స్‌ను పంపిండడానికి ఏర్పాటు చేశామన్నారు. ఈ డబ్బు ఎవరిది అంటే ముఖ్యమంత్రిది, ఆ సంతకం ముఖ్యమంత్రిదే అంటున్నారు. ముఖ్యమంత్రి సంతకము, ముఖ్యమంత్రి సొంత డబ్బుతో డి. ఐ. జి. ఇంక్వెలిజెన్స్ డెకాయ్ వెంబడి పోవడానికి ఏ చట్టము క్రింద అధికారం యివ్వబడింది? రాజప్రముఖ్, గవర్నరు, ప్రెసిడెంటు తప్ప మిగతా ఎవరికి ఎలాంటి రక్షణలేదు రాజ్యాంగం క్రింద. మంత్రిగాని, ముఖ్యమంత్రి గాని, శాసనసభ్యుడు కాని ఎవరైనా గాని అందరూ సమానమే. ఆ ముగ్గురికి తప్ప సామాన్య ప్రజలకు ఏ రైట్స్ వున్నాయో వీరికి అదేరైట్స్ వున్నాయి. కాన్‌స్టిట్యూషన్ ప్రకారం కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ మొత్తం కాబినెట్‌ది. అంతూచే విషయంలో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం మంత్రి పబ్లిక్ సర్వెంటు కాదు,

సెక్షన్ 161 ఐ.పి.పి. క్రింద చూడవచ్చు. భాస్కరరావుగారికి చెబును, మంత్రి కాకపోతే సెక్షన్ 162, 163 ఐ.పి.సి, క్రింద చూడవచ్చు. వాటన్నిటికి చట్టంలో ఒక ప్రత్యేక మైన స్థానం నిర్దేశించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నాకు ఈ విధంగా ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రిగారు అవినీతిని తొలగిస్తామని చెప్పడం సంతోషం. అందరమూ కోరేది కూడా అదే. వారికి ఫిర్యాదులు వస్తే ఎక్కడ రిపోర్టు ఇవ్వడం జరిగింది ? ఏ పోలీసు స్టేషనులో రిజిస్టర్డు చేశారు ? జి.డి. లో ఎంటర్ చేశారా అని అడుగుతున్నాను. రిపోర్టు చేస్తే స్టేటుమెంటు రిజిస్టర్డు చేయాలి, అది చేశారా అని అడుగుతున్నాను. ట్రాప్ చేయటానికి ప్రభుత్వంలో ఒక ప్రత్యేక విభాగం వుంది. అది యాంటి కరప్షన్ బ్యూరో. కేంద్రానికి సంబంధించి స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంటు వుంది, వీరిద్దరూ ట్రాప్ చేయాలి, పట్టుకున్న డబ్బుపై ఫినాప్తలిన్ పౌడర్ చల్లాలి. కొంతమంది పెద్దమనుష్యుల యెదుట ఈ నోట్లకట్టను పట్టుకుని వాటర్‌లో వేస్తే అవి పింక్‌గా మారితే కోర్టులో కేసుపెట్టాలి. అక్కడ దోషిగా నిర్ణయించడం జరుగుతుంది తప్ప మనమే ఆయనను దోషిగా నిర్ణయించి మాట్లాడటం సబబుకాదని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమం అంతా జరిగిందనే వార్త మనకు రాలేదు, పత్రికల ద్వారానే ఈ వార్త వచ్చింది, మంత్రిపైకాని, ఒక సభ్యునిపైకాని ఒక అవినీతి ఆరోపణ వచ్చినప్పుడు అధ్యక్షా, పార్లమెంటులో సంఘటన, కాల్ అండ్ షకర్ కాంపేషన్ మనవి చేస్తాను. ముద్గల్ అనే పార్లమెంటు సభ్యునిపై అవినీతికి సంబంధించి ఒక ఆరోపణ చేయబడినప్పుడు అక్కడ హౌస్‌కమిటి చేయడం జరిగింది. ఇట్ వాజ్ ఎ బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అన్నారు. వాస్తవ విషయాలు తెలుసుకోవాలంటే ఇక్కడ కూడా హౌస్ కమిటి వేయాలి. ట్రాప్ చేశాము, మంత్రివి తీసివేశాము అని చెప్పడంతో సమస్య పరిష్కారం కాదు. వాస్తవ విషయాలు ప్రజలకు తెలియాలి. ఈ సభ గౌరవం, హుందాతనం కాపాడాలంటే హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను. ఆంధ్రభూమి, డక్కన్ క్రానికల్‌లో వచ్చిన వార్తల్ని ఇది బయటపడింది, అదేరోజు ఆదే పత్రిక నిమ్మకూరుకు సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు చేసింది. దానిగురించి కూడా విచారణ జరపాలి. ఎక్కడ ఆరోపణ వచ్చినా విచారణ జరపాలి. చెప్‌ను అసెంబ్లీలో ప్లే చేయాలి. అసలు చెప్‌ను రామకృష్ణ స్టూడియోకు పంపవలసిన అవసరం ఏమి వచ్చింది ? డి. ఐ. జి. ఇంటలిజెన్స్‌ను ఏ కార్యక్రమాలకు ఉపయోగించాలా ? వాటికే వినియోగించాలి కాని ఇటువంటివాటికి ఉపయోగించుకుంటే ఆ పదవికి వుండే హుందా తనం తగ్గుతుంది. వారిని ఇటువంటి పనులకు వినియోగించి మిగిలిన ఆర్గనైజేషన్స్‌ను ప్రక్కకు పెట్టడం సబబు కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— అధ్యక్షా, నేను రెండు విషయాలను మాత్రం మనవి చేస్తాను. మంత్రిగారిని ముఖ్యమంత్రిగారు ట్రాప్‌చేసిన విషయం పత్రికలలో వచ్చింది.

దీన్ని భారతదేశంలోని 70 కోట్ల ప్రజలు ముందు ఆంధ్రుల అభిమానం మంటకలిసిందనేది యథార్థమైన విషయం. మంత్రివర్గ సహచరుడు తప్పుచేస్తే, అవినీతి పనులు చేస్తే ప్రజాస్వామిక పద్ధతిలో క్యాబెనెట్ నుండి తీసివేయాలి, రాజీనామా తీసుకోవాలి. ఒక ఇండస్ట్రియలిస్ట్ వచ్చి పదిపేల రూపాయలు నా టేబుల్‌మీద పెట్టారు. నేను పోలీసులకు రిపోర్టు చేశాను. డి. ఐ. జి. ఇంటలిజెన్స్ పట్టుకున్నారు అని ఆ మంత్రి గారు చెప్పారు. మంత్రి అవినీతిపరుడు కనుకనే నేను ట్రూప్ చేయించానని ముఖ్య మంత్రిగారి పర్షన్ వుంది. ఈ ఇద్దరు మంత్రులు కూడా రాజ్యాంగంమీద ప్రమాణం చేశారు. It is collective responsibility.....We cannot divide them. It is a collective responsibility of the Cabinet of this Telugu Desam Government. సభాదృష్టిలో వీరిద్దరూ సమానమే. ముఖ్యమంత్రి బైవీచ్యూ.... By virtue of his majority he became the Chief Minister. ఈ విషయంలో వాస్తవాలు బయటపడాలంటే జైపాల్‌రెడ్డిగారు కోరినట్లు జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి. అదేరోజు పదిపేల రూపాయల కట్టలను ప్రతి మంత్రి ఇంటికి, ఉపేంద్ర ఇంటికి కూడా పంపించి వుండవలసింది. అప్పుడు ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధిని కాశ్మీర్‌నుండి కన్యాకుమారి వరకూ చేసే చాటిచెప్పి వుండేవారము. ఒక కట్ట కూడా తిరిగి వచ్చివుండేది కాదు.

(అధికారపక్ష సభ్యులనుండి ఇంటరప్షన్)

లాల్‌బహదూర్ శాస్త్రిగారు కేంద్రంలో రైల్వేశాఖ మంత్రిగా వున్నప్పుడు ఎక్కడో యాక్సిడెంట్ అయితే, అందుకు తనబాధ్యత లేకపోయినా వారు తమ పదవికి రాజీనామా ఇచ్చారు. ఈనాడు తెలుగుదేశం కీర్తిప్రతిష్ఠలు నిలబడాలంటే, ఈరోజే ముఖ్యమంత్రి గారు స్ట్రయిట్‌గా రాజ్‌భవన్‌కు వెళ్లి రాజీనామా ఇచ్చి తిరిగి ఎన్నికలలో నిలబడాలని నేను సలహా ఇస్తున్నాను. దానిని పాటించవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబ్రహీం పట్టణం):— పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్. ఇప్పుడు యెట్లాగూ మాకు అవకాశం రాదు, నా పాయింట్ ఆఫ్ ఆర్డరు యేమిటంటే, కరప్షన్ అంటే యేమిటో నాకు యింతవరకు అర్థం కావడంలేదు. ఆ రోజు ముఖ్య మంత్రిగారు పరంగల్లు నుండి కుటీరం కట్టడానికి రూ. 6 లక్షలలో.....

మిస్టర్ స్పీకర్ :— మీ పాయింట్ ఆఫ్ ఆర్డరు యేమిటో చెప్పండి.

శ్రీ ఎ. జి. కృష్ణ :— ఆ రోజు ముఖ్యమంత్రిగారు.....

మిస్టర్ స్పీకర్ :— మీ యిష్టం వచ్చినట్లు మాట్లాడకూడదు. పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అది కరక్షన్ కాదా అని అడుగుతున్నాను. ఇప్పుడు....

Mr. Speaker — What all Mr. A. G. Krishna has said would be expunged from the records.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రాజిరెడ్డి (హుజరాబాదు) :— అధ్యక్ష, భారతదేశ చరిత్రలో మన ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో యిది కనివిని యెరుగని ఘట్టం. ఇది అవినీతి నిర్మూలనకు మన తెలుగుదేశ ప్రభుత్వం ఎన్. టి. రామారావుగారు చేసిన చర్య యేదయితే ఉందో అది శ్లాఘించవలసిన విషయం. ఈనాడు మంత్రిగారిపై యేదయితే చర్య తీసుకున్నారో ఆ చర్య తీసుకున్నందుకు వా రేదైయితే ఆ మంత్రిపైన ప్రేమ ఒలకబోస్తున్నారో, ఆ విధంగా చర్య తీసుకోవడం సమంజసం కాదని అంటున్నారో అది యీనాడు తన తోటిమంత్రిపయిన అవినీతి వచ్చినందుకు ముఖ్యమంత్రిగారు యేదైయితే చర్య తీసుకున్నారో అది సమంజసమైనదే. దీనికి టేప్ రికార్డులు పెట్టడం, తర్వాత పోలీసు అధికారిని పంపడం ఇది ప్రజాస్వామ్యమేనా ? సబబా అని అడగడం సమంజసం కాదు. వారికి ఒకబాధ ఉంది. 35 సంవత్సరముల చరిత్రలో యింతకు ముందు మంత్రులు చేసిన అవినీతివిషయం అప్పటి ప్రభుత్వం కాపాడుకుంటూ వచ్చింది. దీనికి సభాముఖంగా యెన్నో కమిటీలు వేసి దానిమీద యెటువంటి చర్య తీసుకోపించా పోయింది. తన తోటిమంత్రిపైన యిటువంటి చర్య తీసుకున్న ఎన్. టి. రామారావు గారు పాతచరిత్రను బయటపెట్టి యెక్కడ మాపై చర్యతీసుకుంటారో అని వారికి ఒక భయం ఉంది. భారతదేశ చరిత్రలో ప్రపంచ చరిత్రలో యేదో అవినీతి నిర్మూలన కొరకు ఎన్. టి. రామారావుగారు నీతినిజాయితీ కలవారు యిది ప్రజాస్వామ్యం అనుకునేవారు శ్లాఘించవలసిన విషయం. ఈ 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పత్రికాప్రకటన చేయతేదని అన్నారు. ఈ మధ్య మూడు రోజులు సెలవురోజులు కావడంవల్ల ఆ చర్య తీసుకోలేదు. వారికి యీ ఉబలాటం యెందుకు వస్తున్నదో....

(ఇంటరప్షన్స్)

ఇదేనా ప్రజాస్వామ్య లక్షణం ? ఒక అభ్యర్థి మాట్లాడుతూ ఉంటే కాకిగోల పెట్టడం యిది ప్రజాస్వామ్య లక్షణమా? ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. మీ విషయం ప్రజలకు తెలిసిపోతుంది. మీరెంత కాకిగోల పెట్టినా మా తెలుగుదేశం ప్రభుత్వంమీద మా ఎన్. టి. రామారావుగారిమీద.....

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్ :— పాయింట్ అఫ్ ఆర్డర్‌ను మిస్‌యూజ్ చేయవద్దు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రాజిరెడ్డి :— గౌరవ సభ్యులకు పనవి చేస్తున్నాను. నేను మాట్లాడే ఎప్పుడు యెవరు మాట్లాడవద్దు. అధ్యక్షులు వారు వారిని మాట్లాడనీయకుండా చేయండి. ఈ వాకిగోలను మానిపించాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— దీనిని అడ్మిట్ చేసే ముందు ఒక్కరికే అవకాశం యిస్తానని చెప్పినాను. మీరంతా అగ్రిమెంటుకు వచ్చినారు. ఇదంతా యేమిటి? ఇప్పటికే చెబుతున్నాను 329 క్రింద నోటీసు యిచ్చినవారికి ఒకరికే అవకాశం యివ్వాలని మీరొక అగ్రిమెంటుకు రండి. అందరూ మాట్లాడితే యెట్లా? ఈ సభఅంతా 329 తోనే అయితే యింక యేమీ అవసరం లేదా?

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఈ చర్చకు సంబంధించినంతవరకు యిది ముఖ్యమంత్రిగారు తీసుకున్నటువంటి చర్య తెలుగుదేశ ప్రభుత్వ ఆంతరంగిక సమస్యగా మేము భావిస్తున్నాము. ఎందుచేతనంటే వారికి పెద్ద మెజారిటీ ఉన్న స్టేబుల్ ప్రభుత్వం తెలుగుదేశం అధికారంలో ఉన్నసంగతి అందరికీ తెలిసినదే. ఈ అవినీతికి వ్యతిరేకంగా యెటువంటి చర్య తీసుకోవడం లేదని (శ్రీ పి. రామచంద్రారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు) నిన్న, మొన్న గవర్నరు ప్రసంగంపైన నేను వ్యక్తంచేసిన దానిలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా చెప్పినాను. ఎందుచేతనంటే మౌలికంగా పాత గవర్నమెంటుకు కొత్త గవర్నమెంటుకు మార్పు యేమీ కనపడడం లేదని చెప్పినాను. ఆనాడు మా సహచర్యులుగా ఉన్నటువంటివారు కూడా మీ కాంప్లిమెంటరీ యెట్లాఉందో కొంత క్లేరిఫై చేయాలని కోరడం జరిగింది. ఈ చర్యను నేను అనుకున్నది యేమిటంటే పార్శియల్‌గా కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయానికి యిది ఒక విజయం అని కమ్యూనిస్టుగా నేను భావిస్తున్నాను. ఇంకా మీరు చేయవలసిన గురుతర బాధ్యత చాలా ఉంది. మీకు తెలుసు పాత గవర్నమెంటు హయాంలో ముఖ్యమంత్రులు మొదలు కేబినెట్ మంత్రులు చేసినటువంటి కరప్షన్ ప్రాక్టీస్ దేశానికి తెలుసు. దానిపైన ఒక స్టేబుల్ గవర్నమెంటుగా ఉన్న మీరు జుడీషియల్ ఎంక్వయిరీ లేకపోతే యేదైనా ఒక డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ పెట్టండి. ఆ పాపాలన్నీ బయట పెట్టవలసిన బాధ్యత మీపైన ఆధారపడి ఉంది. రెండవది మీలో కూడా యింకా యీ ప్రాక్టిస్ కలిగినవారు ఉన్నారు. ఈ ఒక చర్యతో వారిని విజిలెంట్ చేయవద్దు. ఇంకా దీనియొక్క క్రమము కొనసాగుతూ ఉండాలి. ఏదో ఐ. ఏ. ఎస్. ఆఫీసర్స్ ఇద్దరు ముగ్గురు మీద చర్య తీసుకుంటే యిది ఆగిందా అంటే ఆగలేదు. ఇప్పుడు మంత్రివర్యునిపైన కూడా వచ్చింది. నేను మొన్ననే ఇండికేషన్ చేశాను కూడా. ఏమనీ 'మీలో కూడా కొన్ని లుకలుకలున్నాయి' అని అన్నాను. దయచేసి వాటిని ప్రక్షాళన కార్యక్రమానికి మళ్ళించండి; అవి డైరెక్షన్ యిచ్చాను. ఎన్నికలలో క్లీన్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తామని గంభీరోపన్యాసాలు చేశారు. అది లేకపోతే నైతిక

విలువలుండవు. అప్పుడు మీ ప్రభుత్వము పతనమవుతుంది. పాత ప్రభుత్వము కూడా నైతిక విలువలకు విరుద్ధంగా కొన్ని చర్యలు తీసుకొన్నది. వాని పాటికి వాదోషం పట్టినట్లుగా మీ దగ్గర పట్టుకొడదు. ఎందుకంటే బిజు పట్నాయక్ మీద, ప్రతాప్‌సింగ్ కైరాన్ మీద చర్యలు తీసుకోవడం జరిగింది. అందరిని బోన్ మీద పించెట్టారు. అయితే వారిమీద తీసుకొన్న చర్యలకు వాదోషం పట్టింది. ఆ రకంగా పుందకుండా, ప్రాంప్ట్‌గా వుంది, క్లియర్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తామన్న మాటను సార్థకం చేసుకోవాలంటే ఇంతా వున్నటుపంటి వారియొక్క ఆచూకి లీయడానికి మీరు ప్రయత్నముచేసి, మీరు పెట్టుకొన్న విభాగము డిమోరలైజ్ కాకుండా, చూసుకోవలెనని మనవి చేస్తున్నాను. పోలీసును పెట్టుకొన్నారని అన్నారు. పోలీసును పెట్టుకోకపోతే మరెవరిని పెట్టుకొంటారు? డెటా యిట్స్‌ను పట్టుకోకపోలే పోలీసుమీద నెట్టేస్తాము. అసమర్థులంటారు. ఆలాగే దొంగ తనాలు. అప్పారావును ఎందుకు పంపించారు, ఇతరులమీద సి. ఎం. గారికి నమ్మకము లేదా? అప్పారావు వారి బంధువనియా అని ఒక మోటివ్ ఆపాదించారు.

మెజారిటీ ప్రతిపక్షపార్టీ వారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరినీ పొగిడే నపున్య లేదు. ఇందిరా కాంగ్రెసు పార్టీ (ఐ)కి వ్యతిరేకంగా ఇక్కడ ప్రతిపక్షాలు కూర్చొని వున్నాయి. తమ పాలసీని రూపొందించుకొని వున్నాయి. మేము కూడా వున్నామనే విషయంమీద మేము మాట్లాడుతున్నాము. ఎవరికీ చెక్కభజన చేయడం మాకు అవసరము లేదు. ఎవరి కార్యక్రమాల మీద వారుంటారు. చాము అర్థం చేసుకోవలసిన అవసర ముంది. మాటి మాటికి చెక్కభజన చెక్కభన అని అనటం పంచిదికాదు. బాధ్యత కలిగిన మదన్‌మోహన్‌గారికి రాజకీయాలు బాగా తెలిసిపుంటే కూడా 'చెక్కభజన చేస్తున్నారని' అంటే .... మా అంతటి ఘాటు ఉపన్యాసాలు మీరు చేశారా? వాళ్లకు ఐ ఓపెన్ జరిగేట్లు ఎన్‌లైటెన్‌మెంట్ ఇచ్చే స్పీచెస్ వారు ఇవ్వలేదు. మీరు మంచి అడ్మినిస్ట్రేషన్ నడపాలని, ఒక కన్‌స్ట్రక్షన్ ఆలోచన యివ్వడమేతప్ప, బ్రహ్మముళ్లతో ఏదో పెండ్లికూతురు, పెండ్లికొడుకుల్లాగా చిత్రీకరిస్తే ఇది చీప్ పాపులారిటీ అపుతుంది తప్ప, మరేమీ కాదు.

శ్రీ కె. నాగార్జునరెడ్డి (కంబం) :— అధ్యక్షా, కరప్షన్ ఫ్రీ ప్రభుత్వాన్ని ఇస్తామని తెలుగుదేశం ప్రభుత్వము అన్నారు. అభినందించవలసినది. ముఖ్యమంత్రిగారు మొదటి అసెంబ్లీలో 'మంత్రుల ప్రాపర్టీ స్టేట్‌మెంట్‌ను అసెంబ్లీలో' ఉంచుతామని అన్నారు. కాని ఇంతవరకు జరగలేదు. అది జరిగివుంటే ఇది జరిగివుండేది కాదు. మా పార్టీ తరపున మేము మీ మంత్రులలో ఎంతో కరప్షన్ వుందని ఛాలెంజి చేశాము. రాజశేఖరరెడ్డిగారు ట్రాన్స్‌పోర్టులో కుంభకోణం జరిగిందని అది రుజువు చేయకపోతే రాజీనామా చేస్తానని అన్నారు. ఇపుడు నేనుకూడా అదే అంటున్నాను. రుజువు చేయక పోతే రాజీనామా చేస్తాను. లా మరియు మునిసిపల్ మినిష్టరు రామకృష్ణుడిగారి మీద ఎన్నో కుంభకోణాలు చేసినట్లు బయటకు వచ్చింది. వారిమీద జుడీషియల్ ఎంక్వయిరీ జరపండి. అంతేకాకుండా గత సంవత్సరములో ఎ. సి. బి. ఎంక్వయిరీ 180 వ్యక్తుల

ఓది జరిగాయి. దానిలో ఇద్దరుతప్ప, మిగతావారు కమ్మ కులానికి సంబంధించినవారు వారు. ఈ ఇద్దరిని కూడా నస్పెండు చేయకుండా ఇదే విధంగా పెట్టారు. ఇదిచేస్తూ, రామారావుగారి బంధువైన అప్పారావును ఎ. సి. బి. ఆఫీసరును మంత్రి ఇంటికి ఎందుకు పంపారు ? అంపే వారికి ఇతర ఎ. సి. బి. ఆఫీసర్ల మీద నమ్మకము లేకనా ? లేకపోతే ఎట్లాలేదు ? ఆ్రత పక్షపాతము బంధుప్రీతి చూపినట్లు కాదా ? ఉదయినా అక్రమము, అన్యాయము అత్యాచారము జరిగితే టెలిఫోన్ చేసిన అర్ధగంటలో ఎంక్వయిరీ చేయిస్తానని అన్నారు. మొన్న గవర్నరుగారి స్పీచ్ మీద రజబ్‌అలీగారు 'మీ నమ్మోహనాశక్తి తగ్గిపోయింది' అని అన్నారు. అవును తగ్గిపోయింది; ఇది సినిమా స్టంట్ చేశారని ప్రజలకు తెలుస్తున్నది. గౌరనీయ భాస్కరరావుగారి దగ్గరకు పోయి, ముఖ్యమంత్రిగారి దగ్గరకుపోయి, పార్టీ ప్రతిష్టను నిలుపుకోవాలని చేశారని తెలుస్తున్నది. పార్టీ ప్రతిష్టను బలిచేసి, పార్టీ ప్రతిష్టను పెంచుకుంటారా ? లేకపోతే, మేము ఆరోపించిన కుంభ కోణంపై జుడీషియల్ ఎంక్వయిరీ చేయిస్తారా ?

(Shame, Shame)

I am prepared to resign along with Mr. Rajasekhara Redd, if it is not proved.

శ్రీ బి. నమ్మయ్య (ఒదరాల) :— కరప్షన్ చార్జెస్ మీద రామచంద్రరావు, కార్మిక శాఖామాత్యులుగారిని డిస్మిస్ చేయడం ముఖ్యమంత్రిగారు తీసుకొన్నచర్య ఎవరూ కాదని అనడంలేదు. రాజకీయ కుట్రలతో చేసిందా? లేక కరప్షన్‌లో ఆయన ఇన్వాల్వ్ అయ్యారా అనేది ముఖ్యమంత్రిగారు చెప్పవలసివుంది. ఆయన ట్రావ్ చేయడం వంటి విషయాల్లోకి వెళ్ళటం లేదు. ఒకానొకనాడు నేను ఇదే అసెంబ్లీలో ఆరోగ్యశాఖ మాత్యులమీద హౌస్ కమిటీని వేయమని ఎంత అరచినా కూడా కేవలము టెక్నికల్ అబ్జెక్షన్ మీద త్రోసిపుచ్చారు. ఇంతవరకు ముఖ్యమంత్రిగారు ఆయనమీద ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టరు ఏమి చేయలేదా? లేక ముఖ్యమంత్రిగారికి దగ్గరగా వుంటే వారిని పదలిపెట్టి, పదవికొరకై వేరే మంత్రిమీద కుట్ర పన్ని చేసినవిషయం వాస్తవమా? లేక రామచంద్రరావు బిడ్డ పెండ్లిలో లేక కొడుకు పెండ్లికో గొప్పగా ఘనంగా జరిగిందనే కక్షతో ఈ విధంగా కుట్ర పన్నారా ?

ఇక్కడ వున్న విషయం ఏమిటంటే ముఖ్యమంత్రిగారు స్వయంగా నోట్లమీద సంతకాలు పెట్టి ఎందుకు యివ్వవలసి వచ్చింది ? వారు కక్షతోనే. లేక కోపంతోనే ఎందుకు చేసారో తెలియదుకాని ఆ ఒక్క మంత్రిపైననే కాకుండా ఆరోపణలు ఉన్న మిగతా మంత్రులపైన చేయకపోవడంలో వారు సరిగా ఉన్నట్లు ముఖ్యమంత్రిగారు సర్టిపై చేయగలరా అని అడుగుతున్నాను. దీనిమీద ముఖ్యమంత్రిగారు నిష్పక్షపాతంగా ఒక జుడీషియల్ ఎన్‌క్వయిరీ జరిపించి యాక్షన్ తీసుకోవాలి. కాని మంత్రిని డిస్‌మిస్ చేయడమే కాకుండా ముఖ్యమంత్రిగారు ఇకముందు ఆ మంత్రిపై విచారణ ఏమి చేయ బోతున్నారనేది మాకు కావాలి.

محمد امان اللہ خان ۔ جناب اسپیکر صاحب اخبارات کے ذریعہ یہ چیز معلوم ہوئی اور جب کے اسمبلی کا اجلاس چل رہا ہے یہ معاملہ ملتوی ہوا ایک کیابینٹ منسٹر جناب رام چندر راؤ اور آندھراپردیش کے چیف منسٹر مسٹر این ٹی راما راؤ ہے ٹراب ہوا اسکے بعد دوسرے دن متضاد بیان ۔ یہ ایسا معلوم ہوتا ہے کہ کیابینٹ میں رسا کشی اور آپسی اختلافات ہیں لیکن یہ جو مسئلہ اہم ہے وہ یہ کہ کرپشن کا ہے میں اس تعلق سے چیف منسٹر کو مبارکباد دیتا ہوں وہ اپنے ہی کیابینٹ منسٹر کے خلاف یہ اطلاع ملی کہ وہ کرپشن میں ہیں یہ چیز انکے لئے نہ قابل برداشت معلوم ہوئی اسلئے یہ ایک اچھا اقدام کیا ۔ آندھراپردیش کی حکومت کم از کم پولیٹکل کرپشن کو روک رہی ہے یہ بات بہت اچھی ہے ۔ میں چیف منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں جب اسی اسمبلی میں دوسر منسٹروں کے تعلق سے جیسے وزیر پلدیہ اور وزیر ٹرانسپورٹ بھی کرپشن میں ملوث ہیں انکے خلاف بھی انکوائری کروانے کے تعلق سے بات آئی تھی لیکن آپ ان کے تعلق سے کوئی انکوائری نہیں کروائی ۔ انکے ساتھ ساتھ اخبار دکن کرانیکل میں اپکے اوپر بھی کرپشن کے تعلق سے بات کہی گئی تھی وجےواڑہ میں 34 ایکڑ زمین کے تعلق سے آپ نے ایک کرنم کو سمایا محض اسی لئے آندھراپردیش کے کرنم کو آپ نے ڈیسٹالو کردیا ۔ یہ سارے مسائل ایوان کے اندر آچکے ہیں ۔ میں چیف منسٹر سے گذارش کرتا ہوں کہ ان سارے باتوں کی صحیح صورتحال معلوم کرنے کیلئے آندھراپردیش کے ایک ہائی کورٹ کے جج کے ذریعہ انکوائری کروائی جائے اور عوام کے سامنے لایا جائے ۔ اڈمنسٹریشن کے اندر جو کرپشن ہے اس پر کنٹرول کرنے کیلئے کچھ وقت ضرور لگے گا ۔ لیکن کم سے کم پولیٹکل میں جو کرپشن ہے اسے روکنے کیلئے آپکی حکومت کیا کررہی ہے ۔ اس کا مطلب یہ نہیں ہے کہ 36 سال سے کانگریس حکومت نے کچھ نہیں کیا لیکن اب آپکی حکومت ہے آپ کو سبق سیکھنا چاہیے ۔ جب اندرا اندھی کی حکومت انڈیا سے ختم ہوئی اور جب جنتا پارٹی برسراقتدار آنے کے بعد صرف اندرا ، اندرا بولنے کی وجہ سے پھر دوبارہ ہندوستان کے اندر اندراگاندھی کی حکومت آگئی ۔ جب عوام نے کانگریس سے بیزارگی ظاہر کرتے ہوئے آپکو اقتدار میں لائی ہے خیر یہ مسئلہ انٹی کرپشن کے ذریعہ کیا جانا چاہیے یا انٹیلیجنس مسٹر آپا راؤ کے ذریعہ کیا جانا چاہیے یہ ایک کمل برادری کا جھگڑا ہے ۔ یہ سب باتیں عوام کے سامنے لانے کیلئے میں کہونگا کہ جوڈیشل انکوائری ایک ہائی کورٹ کے جج کے ذریعہ کروائی جائے ۔ خود چیف منسٹر صاحب کے اوپر عوام کی جانب سے چارجس لگائے گئے میں چاہتا ہوں اسکے لئے بھی ایک کمیشن مقرر کیا جائے اور اپکے تعلق سے پھر جو چارجس لگائے جارہے ہیں آپ کھلے دل سے اس کمیشن کا مقابلہ کریں ۔

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షులకు, గౌరవనీయమైన సభకు, గౌరవనీయులైన సభ్యులకు నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ రోజు ఒక విషయం ముఖ్యమైన దానిమీద సభ్యులందరూ తమ అమూల్యమైన అభిప్రాయాలు, సలహాలు యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఒక్కటే నా ఆదర్శము, ధేయము అదేమంటే సమాజంలో యీనాడు ఉన్న అసమానత పారద్రోలి, అవినీతిని కడిగి వేయాలి. అక్రమాన్ని, లంచగొండితనాన్ని దూరం చేయాలనే నా భావంతో యిక్కడ అందరూ ఏకీభవిస్తారని దానికి సందేహంలేదని భావిస్తున్నాను. ఈ సందర్భంలో ప్రాంతీయ విభేదాలు, కులమత తర్వాలు, స్వరప భేదాలు అనేవి నా మనస్సులో లేవని త్రికరణశుద్ధిగా తెలియజేస్తున్నాను. ఒక అధికారి కమ్మకావడమో మరొక అధికారి విజ్ఞుడు అయినవాడు కిమ్మనకపడము అనేది యాక్సిడెంటు పూర్వకంగా జరిగింది, కాని బుద్ధిపూర్వకంగా చేసి తద్వారా అపఖ్యాతిపాలు కావడానికి కాదు నేను వచ్చింది. ఈనాడు సమాజంలో ఉన్న అవినీతిని అక్రమాన్ని ధరించలేక ఏదైనా సేవచేస్తూ తెలుగుజాతికి నా జీవితాన్ని అంకితం చేయడానికి వచ్చానని మనవిచేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇది పబ్లిక్ మీటింగు కాదు సినిమా డైలాగులు కొట్టడానికి, వారు తీసుకోదోయే చర్య ఏమిటో చెప్పమనండి.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇదుటు నేను తీసుకున్న చర్య ఆరంభం మాత్రమే కాని అంతం కాదని మనవిచేస్తున్నాను. తుదిదాకా దీని విషయంలో శ్రమించడం. కృషిచేయడం మానవసమాజం శ్యాతిని, గౌరవాన్ని యినుమడింప చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి అధికారాలు ఏమిటో ఇక్కడ అందరికి తెలుసు. ఎవరినైనా మంత్రిమండలిలో చేర్చుకోవచ్చును. తీసివేయవచ్చును. కాని ఆ అధికారాన్ని నేను నాకు మనస్పూర్తిగా తృప్తిలేనిదే చేయాలని లేదు, ఏమైనా ఆరోపణలు మా మంత్రిమండలిమీద వచ్చినపుడు మా ప్రభుత్వం నైతిక విలువలను కాపాడాలనేది నా ధర్మంగా భావిస్తున్నాను. అంత మాత్రంతోనే ఏదైనా చర్య తీసుకోవడం సమంజసం కాదని నేను భావించాను. కనుక దీని విషయంలో ఒక వెరిఫికేషన్ కావాలని, నాకు నేను ఒక నిర్ణయానికి రావడానికి ముందు యదార్థాన్ని గుర్తించాలని అనుకున్నాను, ఇది ట్రాప్ కాదు, నేను డబ్బు ఇవ్వలేదు. ఆ నోట్లమీద నా సంతకం లేదు అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. కేవలం నా ఆత్మ సంతృప్తి కోసమే వెరిఫికేషన్ చేయమన్నాను. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు, నాయమైన నిబంధన పాటించదలుచుకున్నప్పుడు పరిపూర్ణంగా అవగాహన చేసుకోవాలనే భావంతోనే ప్రభుత్వ పరంగా ఉన్న అధికారిని ఈ విషయం వాస్తవమా కాదా అని తెలుసుకుని చెప్పవలసినదిగా కోరడం అయింది. ఇది ట్రాప్ కాదు, ఆ రకంగా దానిని నడపలేదు అని నేను మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే నాకు అనుమానం కలిగిందో, ఆ వ్యక్తి

ఏపైనా సరే క్షమించడం ధర్మంకాదనే చిత్తశుద్ధితో, ఆత్మ సాక్షిగా, ఒక విధమైన నిజం పుందని రూఢిగా అనుకున్నప్పుడే, నా యొక్క మంత్రిమండలి నుంచి తొలగించవలసిందిగా గవర్నరుగారిని కోరడమైంది. అంతే కాని ఏదో దోషిగా నిర్ణయించి, శిక్ష విధించడం మాత్రం కాదని మనవిచేస్తున్నాను, ఇది కేవలం నా ఆత్మ సంతృప్తికోసమే నేను చేస్తున్న పని సక్రమమే అనే నిర్ణయానికి రావడం కోసమే జరిపించిన వెరిఫికేషన్ అని మనవి చేస్తున్నాను. నేను సీరి చెప్పగలిగినంత పెద్దవాడను కాదని మనవిచేసుకుంటున్నాను. నాకంటే ఎంతో పెద్ద రాజకీయవేత్తలున్నారు. ప్రభుత్వాలు వేరైనా. పార్టీలు వేరైనా, సిద్ధాంతాలు వేరైనా తెలుగుదేశం మనది అని నేను చెబుతూ వచ్చాను. ఈ మాట మీదే నేను ఎప్పటికి నిలబడతాను. ఒక మంచి పనిచేయాలి. ఆదర్శవంతమైన పరిపాలన చేయాలి. ప్రభుత్వం పట్ల ప్రజలకు మంచి సమ్మకం కలిగించాలి అనే ఉద్దేశంతో చేసిన చర్య మాత్రమే ఇది అని తెలియ చేస్తున్నాన్ను అందుకే ముందుగా సభకు తెలియచేయాలనే ఉద్దేశంతో ఏ విధమైన ప్రకటనలు చేయలేదు. ముందుగా గౌరవ సభ్యులకు, సభకు, అధ్యక్షలవారికి తెలపడం నా కర్తవ్యంగా భావించి మీ ముందు ఉంచుతున్నాను. ఇంకా నా వెరిఫికేషన్ పూర్తి కాలేదు. ఆయిన తరువాత ఆ వివరాలన్ని తెలుసుకుని, ఏ చర్య తీసుకోబడుతుందో తెలియచేస్తానని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

ఇకపోతే నిమ్మకూరు భూముల విషయంలో నేను రెవెన్యూ అధికారులకు నిష్పక్షపాతమైన అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా కోరడం జరిగింది. కాబట్టి నాది అనేది లేకులేదు. మీ అందరిలో నేనూ ఒకడిని. సాచారం భూమి విషయంలోకూడా అంతా సక్రమంగానే ఉంది. నాకు దానితో సంబంధంలేదు. అది రామకృష్ణా స్టూడియోకు సంబంధించినది.

(ఇంటరప్షన్స్)

ఈ సమాజంనుంచి నన్ను నేను మినహాయించుకోవడం లేదు. నా బాధ్యత ఎంతో ఉండి. ప్రజలు నన్ను నమ్మారు. ఏదో క్రొత్త జరుగుతుందని ఆశించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా నా బాధ్యతను నేను నిర్వహించడం, సత్య ధర్మబద్ధంగా పరిపాలన సాగించడం నా యొక్క ఆధ్యాత్మకమైన నిర్ణయమని మనవి చేస్తున్నాను. ఎప్పుడైనా సరే ప్రభుత్వపరంగా జరిగిన ఏ చర్యకైనా నేను బాధ్యత వహిస్తానని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో విచారణ పూర్తిగా అయిన తరువాత ప్రభుత్వ పరంగా ఏ రకమైన చర్యను తీసుకోవడం జరిగిందో తెలియచేస్తాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని బట్టి ఒక విషయం తెలిసింది. ఏమంటే ఆత్మ సంతృప్తికోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇది ట్రాప్ కాదని. మరి ట్రాప్ అంటే ఏమిటో నిర్వచించలేదు. వారి

ఆత్మసంతృప్తికోసమే ఈ చర్యక్రమాన్ని చేపట్టడం అంటే కేసులం ఇది ముఖ్యమంత్రి గారికీ, రామచంద్రరావు గారికి సంబంధించినది మాత్రమే కాదు. అందుచేత విచారణ అయిన తరువాత, అడ్మినిస్ట్రేషన్ రెవ్యూ అయిన తరువాత న్యాయవిచారణ ఋజ్ణంగా జరిపించే దాధ్యత ప్రభుత్వానికి ఉంది. This process has to be taken to the logical conclusions. There should not be any shadow of doubt left in the minds of the people.

Sri A. Madan Mohan :— I made it very clear in my statement that it is the prerogative and privilege of the Chief Minister to remove a Minister. Secondly, about the procedure that has been a adopted whether it is correct or not and whether the Chief Minister is directing for a judical enquiry? Thirdly since the Chief Minister is also a party, in fitness of the rich traditions, he should also resign and then entrust this issue to one of his colleagues then has to come in flying colours. I want to know to what extent he will agree to do these things. These are my suggestions.

శ్రీ జి. పుల్లేశ్ :— మన రాష్ట్ర మంత్రిపర్గ సభ్యులలో ఒకరైన రామచంద్ర రావుగారి మీద చర్య తీసుకోవడం సమంజసమే. మంత్రి పదవి నుంచి తొలగించడం కూడా సరైనదే, ఆయనమీద కేసులు పెట్టి, కోర్టుకు పోయే నేరం ఆయన చేశారు. కేసులం పార్టి పరంగానే కాక, ప్రభుత్వపరంగా కూడా బలమైన చర్య తీసుకుంటారా?

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— అధ్యక్షి, మాటర్ క్లారిపై అయింది. జైపాల్ రెడ్డి చెప్పినట్లుగా ముఖ్యమంత్రిగారు ఒక అభిప్రాయానికి, వారి ఆత్మసంతృప్తి కోసమే ఈ చర్య తీసుకోబడింది. అంటే, ఇది కేసులం తెలుగుదేశం పార్టికి మాత్రమే సంబంధించిన వ్యవహారం కాదు. ప్రభుత్వ పరంగా చేయబడింది. మిగతా దర్యాప్తు పూర్తి అయిన తరువాత ఈ విషయంపై పూర్తిగా న్యాయ విచారణచేసి. దోషులకు కఠినచర్య విధించడానికి గాను ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తారా?

شری محمد امان اللہ خان ۔ جناب اسپیکر صاحب چیف منسٹر نے جواب دیتے ہوئے کہا تھا میں نے پیسہ نہیں دیا ۔ یہ ٹراپ نہیں ہے میں اطمنان حاصل کرنے کیلئے یہ انکوائری کروایا ہوں میں پوچھنا چاہتا ہوں کہ آپکی پہلی پر کوئی شخصی حیثیت نہیں بلکہ آپ چیف منسٹر کی حیثیت سے اور مسٹر رام چندر راؤ صاحب کی پہلی پر کوئی شخصی حیثیت نہیں ہے بلکہ ایک منسٹر کی حیثیت سے ہے اب یہ مسئلہ سارے آندھراپردیش کے عوام کا مسئلہ بن چکا ہے اسلئے میں حہ چاہتا ہوں آپ ایک ہائی کورٹ کے جج کے ذریعہ انکوائری کروائیں اور آپ بھی خود ایک فریق ہیں انکوائری کرنے کا سوال ہی پیدا نہیں ہوتا کیونکہ آپ خود ہی ایک فریق کی حیثیت رکھتے ہیں کہ اسلئے کہ آپ نے خود شکایت کرنے والے کو پیسہ دیکر بھیجا تھا اسلئے آپ خود ایک فریق ہیں اسلئے میں چاہتا ہوں کہ کسی ہائی کورٹ کے جج کے ذریعہ اسکی انکوائری کروائی جائے ۔

2-00a m. శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారేమో డబ్బు కాదు అన్నారు. ట్రూప్ లేదు అన్నారు. తన సాటిస్‌ఫాక్షన్ కోసం అన్నారు. He is almost reducing the issue between himself and the Minister. Apart from that, he has gone further ahead and said that the matter is under investigation Who is the agency and what is the scope of enquiry? ఆది వారు ఏమీ చెప్పలేదండీ. ఇన్విస్టిగేషను ఏవిధంగా జరుగుతుందని, క్రిమినల్ ఏజన్సీ ద్వారానో, లేక సివిల్ ఏజెన్సీ ద్వారానో, వారికి ఉన్నటువంటి హక్కులను ఏ విధంగా వాడుకుంటున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చెప్పాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— జరిగినది మంచిపని అయినా కొన్ని శక్తులు దీనిని ఏదో కులమత తత్వాలకు అప్లయ్ చేసుకుని, ఇంకొకవిధంగా ట్రూప్‌చేసి జనముమ్మొక్క దృష్టి పక్కదారులను పట్టించి, ఉపయోగించుకొనకుండా, మీరు విచారణ జరిపించాలని, ఆ విచారణ ఫలితాలను జనంముందు పెడితే సరిపోతుందని నేను చెప్పదలచుకున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, ఇటువంటి విషయంలో ముఖ్యమంత్రినే గానీ, పార్టీని మాత్రం కాదనీ, నేను మీకు మనవిచేస్తున్నాను. ఎంతమంది చెప్పినా వినవలసిన పని నాకు ఉన్నది. దీనిలో సత్యాసత్యాలు తెలుసుకోవలసి ఉన్నది. కాబట్టి దీనివిషయంలో నేను విచారించి న్యాయం చేజిక్కించుకోవలసిన, భాధ్యత గల వ్యక్తినే గానీ, ప్రతివారు చెప్పినదానిని మాత్రమేనని, నేను పార్టీని కానని చెప్పి మనవి చేస్తున్నాను. ఇప్పటికి కూడా, ఇంతవరకూ ఇన్విస్టిగేషను జరుగుతూనే వున్నదని గౌరవ సభ్యులకు తపచ్వారా మనవిచేస్తున్నాను. మనము లోకాయుక్త పెట్టుకున్నాము. దీనిని వెంటనే లోకాయుక్త ద్వారా దాని విషయంలో బాగోగులు విచారించగలనని మనవి చేస్తున్నాను.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. జి. కృష్ణ :— నాచారం ఇంటిగురించి నాకు సంబంధం లేదని చెప్పి ముఖ్యమంత్రిగారు పిలవిచ్చారు. (ఇంటరప్షన్స్)

(ముఖ్యమంత్రిగారు నిష్క్రమించారు)

మిస్టర్ స్పీకర్ :— ఆ విషయం ఇప్పుడు తీసుకురావడం అసమంజసము. 329 రూలు నోటీసులు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, నాకు మాట్లాడడానికి హక్కు ఉన్నది. నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :— ప్రతిదానికి మాట్లాడడానికి ఈ హౌస్‌కు ఒక ప్రొసీజరు ఉన్నది. నేను చెప్పినప్పుడు మీరు మాట్లాడాలి. మీ ఇష్టంవచ్చినప్పుడు మాట్లాడడానికి వీల్లులేదు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— నాచారం ఇంటివిషయంలో మాట్లాడడానికి నాకు అవకాశం ఇవ్వాలి. మీరు మైకు ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు దానిపైన నాకేమీ సంబంధం లేదని చెప్పారు. ఒకవేళ ముఖ్యమంత్రిగారికి దీనిగురించి సంబంధం లేకపోతే పి. డబ్ల్యు. డి. శాఖవారు ఎందుకు అక్కడ పనిచేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :— దీనిమీద వేరే నోటీసు ఇవ్వండి.

(డి. నారాయణస్వామి ఇన్ ది చైర్)

MATTER UNDER RULE 329

re : Huge Loss to Agriculturists and Damage caused to Roads Due to Heavy Rains in Nellore and Prakasam Districts.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— అధ్యక్షి, నెల్లూరులో పడిన అకాల వర్షాలు అక్కడంతా నష్టం చేసినది. మొలకొలుకుల పంట కోతకు వచ్చింది. కొంతమంది కోసిన పంటను కట్టి నేలమీద పెట్టారు. ఈ ఒరదలపల్ల దాదాపుగా రు. 40 లక్షల దాకా నీటి పాలయ్యాయని, కొన్ని కుంటలు, చెరువులు తెగిపోయాయని, దీనివల్ల రైతాంగానికి విపరీతమైన నష్టము వాటిల్లిందని, రైతులే కాకుండా తుఫానువల్ల చేతి వృత్తులు చేసుకునేవారు కూడా నష్టపోయారనీ, ఇళ్ళు కూలిపోయాయని కూడా తెలియజేయడం అయింది. కేవలం నెల్లూరు జిల్లానే కాదు, చిత్తూరు, కాళహస్తి తాలూకా తదితర తాలూకాలుకూడా నష్టపోయాయి, అన్నిటికంటే పెద్దనష్టం ఏమిటంటే ధాన్యం మొత్తం కోతకు వచ్చినటువంటిది కలర్ పోయి, ముక్కిపోయినది. ఈ ముక్కిపోయిన ధాన్యాన్ని తీసుకునేవాళ్ళు లేక ఏమి చేయాలని తోచకుండా వున్నారు రైతాంగం. పెట్టిన పెట్టుబడి కూడా రాక అక్కడ ఇక్కడా తెచ్చిన అప్పులు ఎలా తీర్చుకోవాలో తెలియక రైతాంగం ఇబ్బందిలో వున్న పరిస్థితి, వాళ్ళకు అసలు అర్ధం కానటువంటి స్థితిలో వున్నారు. అలాగే కొన్ని గ్రామాలు నీళ్ళలోనే మునిగివున్నాయి. 50 చెరువులదాకా తెగిపోయాయని చెపుతున్నారు. ఆ ధాన్యం కొనడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని నష్టానికి గురయిన చేతి వృత్తులవాళ్ళకు, వ్యవసాయ వృత్తుల వాళ్ళకు, వరద బాధితులకు ఇచ్చినటువంటి సహాయాన్ని, ఏవిధంగా చేసారో, ఈ ధాన్యం అమ్ముడుపోయే ఒరకు పన్నును రద్దుచేసే కార్యక్రమానికి పూనుకోవాలని కోరుతున్నాను. తక్షణ సహాయాన్ని చేకూర్చడానికి, మరమత్తులను చేసుకోవడానికి కావలసిన నిధులను విడుదల చేయాలని చెప్పి కోరుతూ, ఇంతవరకూ ప్రభుత్వంవారు చేసిన ఏర్పాట్లగురించి ప్రకటించవలసినదిగా కోరుతున్నాను. సంబంధించిన మంత్రిగారు ఇక్కడ లేరు మరి.

re : Huge Loss to Agriculturists and Damage Caused to Roads Due to Heavy Rains in Nellore and Prakasam Districts.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— నెల్లూరు పరిస్థితి చాలా దురదృష్టకరమైనది. ఇదివరకు 1977 లో, 1979 లో అదే విధంగా 1980 ఒ సంవత్సరం, 1981 ఒ సంవత్సరాలలో ఒరదలు వచ్చాయి. ఇప్పుడు రెండుసార్లు తుపానులను గురయ్యింది. ఈ సంవత్సరం పరిస్థితి వాగుంది, ముందుగా వర్షాలు పడ్డాయి, వెన్నానది వాగావుంది పంటలుకూడా దాగా వండుచున్నాయని చెప్పి అందరూ సంతోషించారు. అధికారులు కూడా ఎస్టిమేట్ వేశారు. మాచూలు దానికన్నాకూడా పంటలు ఎప్పుడూ లేనంత విరివిగా పండాయని అందరూ సంతోషించారు. అధికపంటలతో వున్న ఫొటోలుకూడా చాలా నయనానందకరంగా వున్నాయనుకున్న స్థితిలో ఒర్షాలు పచ్చి నెల్లూరుజిల్లాలో భీభత్సాన్ని సృష్టించిది, ఒరదలు వచ్చాయి. చెరువులన్ని తెగిపోయాయి. మొలకొలుకుల పంట సీజన్‌చచ్చి కోస్తున్నారు, కోసిన పంట మునిగిపోయింది. ధాన్యం అంతా రాలిపోయి సీటిలో పడిపోవడం జరిగింది. వేరుశనగ పంటకూడా పూర్తిగా పాడైపోయింది. ధాన్యం కోసి కుప్పలు వేశారు. అది 5 అడుగులలోతు ఒరదనీళ్ళు వచ్చి లోపల వున్న ధాన్యం పాడైపోయింది. కడపజిల్లాలో వున్న గూడూరుకు కొంత పరకు బాగావున్నా మిగతా ఇతర రాలూకా ప్రాంతం మెట్ట ప్రాంతం. ఓదయగిరి,వాకాటి వింజమూరు, పొదలకూరు తాలూకాలో చేతికిపచ్చిన క్రాప్, పండిన పంటంతా, పొగాకు వేరుశనగ, మిరప, మొలకొలుకులు, వరి మొదలగు పంటలు అన్నిరకాలుగా రైతాంగాన్ని ఈ తుపాను ఆగ్రహించింది. నీళ్ళలో నిండిన పంటను బయటకు తేవడానికి అవకాశం లేదు. మొత్తం జలాధారము అయిపోయింది. నేషనల్ హైవేతో ప్రక్కన పుంటే తప్ప అటు తెత్తుకోవాలి కాని వేరే అవకాశంలేదు. ఉదయగిరి నుండి వచ్చిన మనుషులు చెపుతున్నారు, నాకు తెలిసింది ఏమంటే కోసిన పంట తెచ్చుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి ఇక్కడ వున్నదని ఫొటోల కొలుపు పొంగడం దాదాపు 70 చోట్లకు పైగా గండ్లు పడడం జరిగింది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం చేపట్టవలసిన కార్యక్రమం ఏమిటో ఆలోచించవలసిన పనివుంది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి,మంత్రి గారి దృష్టికి తీసుకరావడం జరిగింది. ప్రధానంగా ఈ వేళ జరగవలసిన కార్యక్రమాలు కొన్ని వున్నాయి. ప్రభుత్వం ఇప్పటివరకు అనధికార ఆంచనాల ప్రకారం సుమారు నెల్లూరు జిల్లాలో, దక్షిణ తాలూకాలో 50 కోట్లపై చిలుకు. మిగత జిల్లాల్లో కలిసి 50 కోట్లపై చిలుకు, అంటే 100 కోట్ల రూపాయల విలువగల పోగాకు గాని, ధాన్యం గాని పూర్తిగా నాశనం అయిపోయింది. ఈ నష్టాన్ని మనం పూడ్చలేము. మన వ్యవస్థలో రైతులు పోగొట్టుకున్న దానిని తిరిగి పూడ్చుకునే పరిస్థితి లేదు. అదే పరిశ్రమ అయితే అయితే ఏదో ఇన్‌ష్యూర్ చేసుకొని కొంత డబ్బు సంపాదించుకునే అవకాశం వుంది. కాని రైతులు ఈ రోజు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు. కొద్దోగొప్పో సహాయం

ప్రభుత్వం చేస్తుందేమో అని ఎదురుచూస్తున్నారు. నేను నిర్దిష్టంగా చేసే ప్రతిపాదన ఏమిటంటే, మొత్తంనష్టం వివరాలను పూర్తిగా రాలూకావారీగా, గ్రామాలవారీగా వేకరించడానికి కొంత సమయం పడుతుంది. జిల్లా కలెక్టర్లు, మిగత అధికారులు ఆ కార్య క్రమంలో నిమగ్నమై వున్నారని మాకు తెలుసు. ఇక్కడ రాజకీయాలకు తావులేదు. ఇక్కడనుంచి కూడా అధికారులను పంపించి జిల్లా యంత్రాంగానికి సహకరించి, అంచ నాలు చేయించాలి. పరదలలో పూర్తిగా దెబ్బతిన్న వారికి. అన్ని కోల్పోయిన వారికి కనీసం తినడానికి కావలసినటువంటి ఏర్పాట్లు ప్రభుత్వ పరంగా వెంటనేచేయాలి. కనీసం 10 రోజులు పరదైనా రూ సీరు తీసే పరదైనా వారికి సహాయం అందచేయాలి. ఈ రోజు ఉదయం నెల్లూరుకు ఫోన్‌లో మాట్లాడితే, ఆకాశం అంతా మేఘావృతం అయిందని, పెద్ద వర్షం వచ్చే ప్రమాద వుందని నాకు చెప్పారు. పరిస్థితి ఈ విధంగా కొనసాగితే పరిస్థితులు ఎలా వుంటాయో అని నాకుకూడా భయంగా, ఆందోళనగా వుంది. అందు వల్ల నేను చేసే నిర్దిష్టమైన ప్రతిపాదన ఏమిటంటే లాంగ్ టర్మ్ మెజర్స్ గురించి తరు వాత ఆలోచిస్తాము. వెంటనే చూడవలసింది ఏమిటంటే, ఎక్కడెక్కడ చిన్నచిన్న గండ్లు పడ్డాయో, లేకపోతే పూడ్చవలసిన గండ్లు వున్నాయో, వాటిని యుద్ధప్రాతిపదికపై వెంటనే చేయండి. రైతులు తీసుకున్న రుణాలన్నీ వాయిదా వెయ్యాలి. ఈ సంవత్సరం పారు కట్టవలసిన రెవిన్యూ రద్దుచేయాలి. ఇక్కడ కనిపిస్తున్న ఆకారణం ఏమిటంటే కొన్నిచోట్ల రెగని చెరువులు వున్నాయి. వాటినిండా నీరు వుంది. వాటిని తిరిగి వినియోగించుకుని పంట చేసుకోడానికి అవసరమైన విత్తనాలను సప్లయి చేయాలి. విత్తనాలు నెల్లూరు జిల్లాలో లేవు.

బియ్యంధర నెల్లూరులో నాలుగు రూపాయలా యిరవై పైసలు వుంది. ఈ రోజు విత్తనాలు కావాలంటే పుట్ట వేలరూపాయలకు వెళ్లే ప్రమాదం వుంది. రైతుల దగ్గర విత్తనాలు లేవు. కొద్దిమంది వ్యాపారస్తులు మాత్రం స్టాకు చేసుకున్నారు. అందు వలన రైతులు రెండోపంటకు విత్తనాలు కొనాలంటే కష్టంగా వుంది కాబట్టి, ప్రభుత్వం ఇతర ప్రాంతాలనుంచి విత్తనాలను సబ్సిడీ ప్రాతిపదికమీద సరఫరా చేయాలి. కనీసం ఈ ఒక్కసహాయం అయినా రైతాంగానికి చేయకపోతే రైతులు తిరిగి కోలుకునే పరిస్థితి లేదు. అందువల్ల రాష్ట్రంయొక్క ఆహారధాన్యాల పరిస్థితి కూడా దెబ్బతినే ప్రమాదం వుంది. పాడయిపోయిన ధాన్యం పోగా కనీసం 25 శాతం ధాన్యం అయినా మిగిలితే, ఈ ధాన్యాన్ని కొనే నాధుడే లేడు. పంట రంగుపోతుంది, పచ్చరంగు వచ్చేసింది. కొన్నిచోట్ల మొలకలు కూడా వస్తున్నాయని చెబుతున్నారు. కనీసం ఈ ధాన్యాన్ని డిస్ పోజ్ చేసుకోడానికి, బాయిల్డు చేసుకోడానికి, నెల్లూరు జిల్లాలో బాయిల్డు రైస్‌మిల్లులు లేవు. బాయిల్డు చేసుకోవడానికి మద్రాసు తీసుకవెళ్లడానికి స్పెషల్‌గా పర్మిషన్ ఇవ్వా లని మనవి చేస్తున్నారు. పొగాకు పంటతో పాటు నిల్వవున్న స్టాకు కూడా పోయింది.

వీటిని తక్షణమే అమ్ముకోడానికి ఏర్పాట్లు చేయకపోతే, మిగతా స్టాపుూదా పూర్తిగా చెడిపోయే ప్రమాదం వుంది. రాష్ట్రప్రభుత్వం టుబాకో బోర్డులో సంప్రదించి, కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి ఎస్.టి.సి.సి. పరిధిలోకి తెచ్చి, తక్షణమే కొనుగోలు కార్యక్రమం చేపట్టాలి. పొగాకు పండించే రైతులు తీసుకున్న రుణాలను కూడా పూర్తిగా వాయిదా వేయాలి. అన్నిటికన్న ప్రధానమైన సమస్య, పర్షంలో దెబ్బతినిన వాళ్లకు, పంట నష్టపోయిన వాళ్లకు ఒక ప్రధానసమస్య బియ్యం. ఈరోజు నెల్లూరు మార్కెట్‌లో బియ్యం లేవు. నెల్లూరు జిల్లాలో రైతులదగ్గర బియ్యం లేవు. కొత్తపంట ఏస్తే పరిస్థితి కొంత బాగుపడుతుందని అందరు అనుకున్నాము.

మిత్రులు చంద్రశేఖర్‌రెడ్డిగారు శాసనసభలో మాట్లాడుతూ పుట్టి రు. 1300, 1400 లకు నేను యిస్తాను, మీరు మార్కెట్లో కంట్రోల్ రేటుకు అమ్మించండి అన్నారు. ఈ రోజు ధాన్యం పనికిరాకుండా పోయింది. మిగతజిల్లాల నుండి ధాన్యాన్ని, ముఖ్యంగా బియ్యాన్ని నెల్లూరు జిల్లాకు తరలించే ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికమీద చేయాలి. ఈరోజు నెల్లూరులో బియ్యం క్వింటాల్ రూ. 450-00 లు వుంది. ఈరోజు కిలో బియ్యం రూ. 4-50 లకు కొనాలంటే దెబ్బతిన్న తరువాత రైతాంగం కానీ, ప్రజలుకానీ, ప్రభుత్వోద్యోగులుకానీ ఎంత బాధపడతారో ఆలోచించండి. మామూలుగా రూ. 2-60, 2-70 పైసలకు బియ్యం అమ్మించే ఏర్పాట్లు చేయండి. ఆ విధమైన హామీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. తెగిపోయిన చెరువులకు శాశ్వత పరమ్మత్తుకు కావలసిన ప్రణాళిక తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించవలసిన అవసరం వుంది. వాటితోబాటు జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించేడానికి స్థానిక అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయాలనీ, శాసన సభ్యుల సహాయ సహకారాలు తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశా• యివ్వాలని కోరుతున్నాను. ఇది చాలా అవసరం. శాసనసభ జరుగుతున్నప్పటికి కూడా నా స్వంత పనుల మీద నేను రేపో, మాపో, అక్కడికి వెళ్లవలసి వస్తుంది. స్థానిక శాసన సభ్యుల సహాయ సహకారం కూడా తీసుకుని జిల్లా అధికారులు పనిచేసేటట్లుగా ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను. పూర్తి వివరాలు వచ్చిన తరువాత మొత్తం నష్టంఎంతో తెలిసిన తరువాత రాష్ట్రప్రభుత్వంకానీ, కేంద్ర ప్రభుత్వంకానీ, ఏ విధంగా సహకరించాలో తరువాత మాట్లాడుతాము. తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి :— నేను స్వయంగా అనేక పరద దాకిడికి జరిగిన గ్రామాలను చూచాను. సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, వాకాడు, పర్వేపల్లి మరియు రాపూర్ ఏరియాలలో పోసినపైరు అంతా కొట్టుకుపోయింది. నిల్వ వున్నటు

ఎంటి పైరులోకూడా రెండు, మూడు అడుగుల నీరు నిలిచిపోయింది. జొన్న మొలక రెత్తింది. ఈ పరిస్థితిని హోల్ట్ మినిష్టరుగారికి, ఇరిగేషన్ మంత్రిగారికి స్వయంగా చూపించడం జరిగింది. మొత్తం రైతులనేవాడు పనికిరాని పరిస్థితులలో, ఘోరమైన పరిస్థితులలో నాశనం అయిపోయాడు. కాళింది, స్వర్ణముఖి నదులలో పశువుల, మనుషుల శవాలు కొట్టుకుపోయాయి. ఏ వూరిలో కూడా రైతు అనేవాడికి ఒక్క గింజ కూడా మిగలలేదు. మెట్ట ప్రాంతంలో వున్న అరఎకర, ముక్కాలు ఎకరా వున్న అది ముగ్గిపోయి, కంపుగొట్టే పరిస్థితిలో, పచ్చగింజ పట్టిపోయాయి. ఎందుకు పనికిరాని పరిస్థితిలో పడిపోయింది. మిరపచెట్లు పనికిరాకుండా పోయాయి. జొన్నపైరు మునిగి పోయి, కోసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ పరిస్థితిలో రైతును ఎట్లా ఆదుకోవాలో ప్రభుత్వం ఆలోచించాలి. రైతు పరిస్థితి ఇలా వుండగా ఎల్. ఎమ్. బి. వాళ్లు, రుణాలు కట్టమని రైతులకు నోటీసులు జారీ చేశారు. వెంటనే వాటిని వాయిదా వేయవలసిందిగా నేను కోరుతున్నాను. చాలా చోట్ల చెరువులు తెగిపోయాయి. తెగనిచోట్ల చెరువులలో నీరువుంది చాబట్టి పైరు వేసుకొనే అవకాశంవుంది. అందువల్ల తిరిగి పైరు వేసుకోవడానికి రైతుకు ప్రభుత్వం మరల లోను యివ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. పంట వేసుకోవడానికి రైతుల దగ్గర విత్తనాలులేవు. వేరే జిల్లాల నుంచి తెచ్చి రైతులకు విత్తనాలు సప్లయిచేస్తే మంచిది. వెంటనే రైతులకు సబ్సిడీ రేట్లలో విత్తనాలు, అప్పులు యిప్పించాలనీ, తీసుకున్న రుణాలను వాయిదా వేయించాలని కోరుతూ వెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మానుగుంట ఆదినారాయణరెడ్డి (కందుకూరు) :— అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ఘోర విపత్కర పరిస్థితి గురించి మిత్రులు చెప్పారు. దానితోపాటు ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకా కూడ విపరీత నష్టానికి గురిఅయింది. దాన్ని గురించి పత్రికలలో రకరకాల ప్రకటనలు వచ్చాయి. ఆంధ్రజ్యోతి ప్రకారం చూస్తే 20 కోట్లు నష్టము సంభవించినట్లు తెలుస్తున్నది. విషయం తెలిసి నా నియోజకవర్గానికి వెళ్లాను. అక్కడున్న ఒక్క అధికారి కూడ ఏ గ్రామానికి పోయినట్లులేదు. అంచనాలు వేసినట్లు లేదు. వారు తమ యిళ్లలోనే వున్నారు. ఏడవని రైతులేడు. అక్కడ నుంచి కొన్ని పొటోలు తీసుకువచ్చాను. దెబ్బతిన్న ధాన్యము, కందులు శాంపిల్స్ తీసుకువచ్చాను. ఇవి అమ్ముకోడానికి పనికిరావు. లోన్స్ వెయివ్ చేయాలి. సబ్సిడీ రేటుపైన విత్తనాలను సరఫరా చేయాలి. ధాన్యాన్ని బాయిల్డు మిల్స్ వారు కొనుగోలు చేసే పరిస్థితిలో లేరు. 50 శాతం పంట పర్షములో కొట్టుకుపోయింది. మిగతా 50 శాతంనాసిరకం ధాన్యాన్ని బాయిల్డు మిల్స్‌ద్వారా మిల్ చేయండి, పౌడరు చేయండి ఏదో విధముగా రైతుల నుంచి కొనుగోలు చేసి వారిని ఆదుకోవలసిన అవసరం వుంది. లోన్స్ వసూలుకు నెల్లూరు

జిల్లాలో నోటీసులు మాత్రం యిచ్చారు కాని మా ప్రకాశం జిల్లాలో జప్తులు మొదలు పెట్టారు. 10, 12 ట్రాక్టర్స్‌ని జప్తుచేశారు. రైతుల బొచ్చెలను కూడ జప్తుచేస్తున్నారు. ఒక వైపున నష్టముతో బాధ పడుతూవుంటే మరొకవైపున వారి బొచ్చెలను జప్తుచేసే పరిస్థితి వుంది. మా డివిజనులోని 5 తాలూకాలపట్ల ప్రభుత్వం ఏ విధమైన శ్రద్ధ తీసుకొనడం లేదు. ఇంకొకచోటకు ఎక్కడికైనా తరలిస్తే మేముపోరాం. ఆ తాలూకాలు చాల సుభిక్షముగా వుందంటున్నారు మంత్రిగారు. అక్కడున్న జిల్లా అధికారులకు వెంటనే అదేశాలు పంపి లోన్స్ వసూలును కొంతకాలము వాయిదా చేయించాలి. షార్ట్‌టర్మ్ లోన్స్‌ని లాంగ్‌టరమ్ లోన్స్‌గాని కన్వర్ట్ చేయించి విత్తనాలను సబ్సిడీ రేటుకు యిచ్చి రెండపకారు వేసుకొనే ఏర్పాటు చేయాలి. యుద్ధ ప్రాతిపదిక మీద ప్రయత్నంచేస్తే తప్ప ఆ తాలూకా బాగుపడదు. మెట్ట, మాగాణి పంటకూడా పోయింది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్ష, తోటి సభ్యులు చెప్పిన విషయాలు చాలవున్నవి. వాటితో ఏకీభవిస్తున్నాను. వాటిని పునరుల్లేఖించవలసిన అవసరం లేదు. అకాల వర్షాల వల్ల జరిగిన నష్టము చాల విపరీతముగా వుంది. సంబంధిత సభ్యులు చాలా సూచనలు చేశారు. అప్పుల వసూలు వాయిదా వేయడం, దీర్ఘకాలిక ఋణం క్రింద మార్చడం, కావలసిన విత్తనాల సరఫరా, కొత్తపంట వేసుకోడానికి వెంటనే ఋణాల విడుదల చాల తీవ్రముగా చేయడం జరగాలి. రోడ్స్, చెరువుల మరమ్మత్తు వెంటనే పూర్తిచేయాలి. అక్టోబరు వర్షాల వలన జరిగిన నష్టమునకు సంబంధించిన కొన్ని అనుభవాంశను చెప్పాలి. మంత్రిగారు ఆయా ప్రాంతాలకు వచ్చినపుడు ఏదో హడావుడిగా లెక్కలు తయారుచేసి సహాయాన్ని అందచేశారు. కాని వాస్తవముగా పంటలు నష్టపోయినవారికిగాని, యిళ్లు పోగొట్టుకొన్నవారికి గాని సహాయం అందలేదు. 1984 ఫిబ్రవరిలో వున్నాం. నష్ట పోయిన వారికి ఈ రోజుకు ఒక్క నయాపైసా కూడ అందలేదు. చెరువులను ఈరోజు వరకు మరమ్మత్తు చేయలేదు. ఎస్టిమేట్స్ తయారు చేయలేదు. నెల్లూరు జిల్లా, దాని పరసర ప్రాంతాలలోను జరిగిన నష్టము విషయంలో ప్రభుత్వం వెంటనే కదిలి తగిన నివారణ చర్యలు తీసుకోవాలి.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— అధ్యక్ష, విపరీత వర్షాలవల్ల నెల్లూరు జిల్లా ఎంత దెబ్బతిన్నదో గౌరవ సభ్యులు వివరించారు. వర్షం లేకపోతే ఎంత యిబ్బంది పడతామో వర్షాలు ఎక్కువ అయినా అంత యిబ్బంది, నష్టం రైతులకు కలుగుతుంది. జాగ్రఫికల్‌గా చూసినపుడు చంద్రశేఖరరెడ్డిగారి వెంకటగిరి తాలూకాకు, వెంకయ్యనాయుడుగారి ఉదయగిరి తాలూకాకు ప్రక్కన వున్నది మా కోదూరు, రాజంపేట తాలూకాలు. మా ప్రాంతం గురించి ఎందుకు మరచిపోతున్నారో తెలియడంలేదు. అధిక వర్షాలవల్ల ఏర్పడిన నష్టము వివరాలు ఒక్కొక్కటే వస్తున్నాయి. ఈరోజు

పేపరులో కాళహస్తి ఎం. ఎల్. ఏ. గారు యిచ్చిన స్టేటుమెంటు వచ్చింది. కోడూరు, రాజంపేట తాలూకాలలో విపరీతమైన నష్టం జరిగింది. అరటి, మామిడి, నిమ్మతోటలు చాల విపరీతముగా నష్టపడినాయి. ఆక్కడనుంచి కూడ సమాచారము తెప్పించుకొని ప్రభుత్వం అక్కడి రైతులకు కూడ సహాయపడాలి. మొత్తం పైరు పాడైపోయింది. అప్పులు వాయిదా వేయడమే కాదు. ఈసారి ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ సీడ్ చేస్తేతప్ప పైరు వేసుకొనడానికి వీలుకాదు. సబ్సిడీ రేటుపైన విత్తనాలయిస్తే రైతు కొంత కట్టవలసి వుంటుంది. అలా కాక సీడ్ ఫ్రీగా డిస్ట్రిబ్యూట్ చేసి, కావలసిన ఎరువులు, మిగరా సదుపాయాలను అందించి పైరు వేసుకొనడానికి ఏర్పాటుచేస్తే తప్ప ఈ దారుణ పరిస్థితి నుంచి రైతులు బయటపడలేరని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (నెల్లూరు) :— అధ్యక్ష, గత 12వ తేదీ నుంచి 12-30p.m
చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో పడిన భారీ వర్షాలవల్ల విపరీత నష్టము సంబంధించి నది. గత 10, 15 సంవత్సరాలలో ఇంత ఎక్కువ ఆదాయం వస్తుందని వూహించని రైతులు ఈ భారీ వర్షాలవల్ల విపరీత నష్టానికి గురి కావలసివచ్చింది. మన రాష్ట్రములో మొలకొలుకులు చాల పేరు ప్రతిష్టను తెచ్చిపెట్టిన సంగతి అందరకు తెలిసినదే. అటువంటి మొలకొలకులను పండించేరైతు ఈనాడు వాటిని తినే పరిస్థితిలో లేడు. సుళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు తాలూకాలలో చాలా భూములు సీటిలో మునిగి వున్నాయి. స్థానిక అధికారులు రాత్రింబళ్ళు కష్టపడి పనిచేస్తున్నారు. వారి కృషిని హర్షించవలసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి నుండి అధికారులను పంపి వారికి సహకరించేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈనాడు మనుషులకు తిండిగింజలు లేవు. పశువులకు పశుగ్రాసం కూడా లేని పరిస్థితి ఆ ప్రాంతాలలో వుంది. ఇతరచోట్ల నుండి పశుగ్రాసం తెప్పించి ధాన్యాన్ని పంపి అక్కడి పశువులను, మనుష్యులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ నష్టాన్ని కేంద్రం కూడా గమనించి వారి సహాయాన్ని కూడా అంద చేయాలి. రైతులు తమ ద్దవున్న ధనమంతా ఇదివరకుచేసిన పైరుకే ఖర్చుపెట్టారు. ఇప్పుడు వారిదగ్గర పైసాలేదు. కుప్పలస్థి నాలుగైదు అడుగుల సీటిలో వుండి కసీసం ఆ ధాన్యం ఉప్పుడు బియ్యంగా కూడా పనికిరాని స్థితిలో వున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే వారికి సీడ్స్, ఎరువులు సబ్సిడీ రేటుకు సప్లయి చేయాలి. ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకులద్వారా, సహకార సంఘాల ద్వారా వారుతీసుకున్న రుణాలు మాఫీచేయకుండా ఆపాలి. నెల్లూరు జిల్లా ప్రతి సంవత్సరం వరదలకు, అధిక వర్షాలకు, తుఫానులకు దెబ్బతింటున్నది. కనుక అటువంటి ప్రాంతాలలో క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. చిత్తూరు జిల్లాలోని కాళహస్తి, ప్రకాశం జిల్లాలోని కందుకూరు తాలూకాలలోని ప్రజలను కూడా ఆదుకోవాలి. ఇప్పుడు చెరువులలో సీళ్ళు వున్నాయి,

కనుక సెకండ్ క్రాప్‌కు నీరు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలివ్వాలని కోరుతూ రైతులకు కాపలసిన ఎరువులు, సీడ్స్‌ఇచ్చి, వెంటనే క్రాప్ ఇన్సూరెన్స్ స్కీము అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. హెచ్. వెంచలరెడ్డి (సర్వేపల్లి) :— అధ్యక్ష, మొన్నటి భారీ వర్షాలవల్ల నెల్లూరు జిల్లా ఘోరంగా దెబ్బతిన్నది. మొలకొలుపులు పూర్తిగా దెబ్బతిన్నాయి. పరికోత కోసి ఓదులు పొలాలపద్దనే వున్నాయి. పంట ఇంకా ఇంటికిచేరలేదు. చుప్పులు కుప్పలుగా వుండి ఆ వర్షాలవల్ల కొట్టుకుపోయాయి. ఉత్తుకూరు, మైపాడు, సర్వేపల్లి గ్రామాలలో పూర్తిగా కొట్టుకుపోయాయి. సూళ్లూరుపేట, వాకాడు ప్రాంతాలలో ఇసుక మేటలు వేశాయి. ఈ పరిస్థితులలో రైతులకు కాపలసిన విత్తనాలు సప్లయి చేయాలి. ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు ద్వారా, సహకార బ్యాంకుల ద్వారా ఋణాలు మంజూరు చేయించాలి. నా నియోజకవర్గంలో సర్వేపల్లి రిజర్వాయర్ వుంది. అది డెల్టా ఆయకట్టు ప్రాంతం. రిజర్వాయరు నిండా నీరు వుంది కనుక సెకండ్ క్రాప్‌కు పర్మిషన్ ఇవ్వాలని కలెక్టరుగారికి ఆదేశాలు పంపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. మాలకొండయ్య (కొండపి) :— అధ్యక్ష, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలో కందుకూరు తాలూకా పొగాకుకు పెద్ద కేంద్రంగా వుంది. అక్కడ చాలా ఎక్కువగా పొగాకును పండిస్తున్నారు. అక్కడ 40 వేల ఎకరాలలో పొగాకు పూర్తిగా దెబ్బతిని కనీసం క్యూరింగ్‌కు కూడా పనికిరాకుండా పోయింది. మంచి పొగాకు కాకపోయినా వున్నదానిని ఎన్. టి. సి. ద్వారా కొనిపించి రైతును ఆదుకోవాలి. ప్రకాశం జిల్లాలో ఇంకా ఇవ్వాపలసిన లోన్స్ వున్నాయి. వాటిని ఇంతవరకూ ఇవ్వలేదు.

(Mr. Speaker :— In the Chair)

ఇప్పుడు తమద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మనవిచేసేదేమిటంటే పొగాకు రైతులను వెంటనే ఆదుకోవలసిన అవసరం ఉంది. రెండపది వారు ప్రభుత్వానికి చెల్లించవలసిన అప్పులు మార్చినెల వస్తోంది కనుక బ్యాంకులు వారు అప్పులు చెల్లించాలని రైతులపై పడే అవకాశం ఉంది. ఈ రైతులు యీ సంవత్సరం అప్పులు తీర్చే పరిస్థితిలోలేరు. కనుక యీ సంవత్సరం రైతుల నుంచి యీ రుణాలు వసూలు చేయకుండా వాటికి యింకొక సంవత్సరం టైము యివ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా మా తాలూకాలోని కొండపి యేరియాలో ప్రాజక్టు ఒకటివుంది, ఈ పారేరు, బిచ్చగుంట ప్రాజెక్టు క్రింద 10,000 ఎకరములు పంట దెబ్బతిని ఉంది. మొత్తంమీద 40,000 ఎకరములలో యీ పొగాకు దెబ్బతిని ఉంది. 10,000 ఎకరములలో పరిపంట దెబ్బతిని ఉంది ఇకపోతే కంది, ఉలవలు పొలాలలోనే మొక్కలు ఎత్తినాయి. కాబట్టి రైతులకు వెంటనే కావలసిన సబ్సిడీ క్రింద ఆదుకోవలసిందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జె. మస్తానయ్య (గూడూరు) :— ఈ వరదలు ప్రారంభం అయిన తర్వాత ఆనాడు జరిగినటువంటి నష్టాన్ని గుర్తించడానికి సూళ్ళూరుపేట ఎం. ఎల్. ఏ. గారు, వెంకటగిరి ఎం. ఎల్. ఏ. గారు మేమందరం కూడా ఆ నెల్లూరు జిల్లాలో ఉన్న తాలూకాలన్నీ పర్యటించినాము. కాళహస్తి తాలూకా యేరియాలో కొంతవరకు పర్యటించినాము. అక్కడ విషాదకరమైన పరిస్థితులు కళ్లారా చూసినాము. మనకు 6వ ప్రణాళిక పూర్తి అయిపోయింది. 7వ ప్రణాళిక పూర్తి అవుతోంది. అందువల్ల యీ భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం యేమిటంటే చెరువులు తెగిపోయినాయి, నదుల కట్టలు తెగిపోయినాయి. దీనికి యీ 35 సంవత్సరాల కాంగ్రెసు దుష్ట పరిపాలన కారణంగా యీనాడు నెల్లూరుజిల్లా, కడప, ఒంగోలు జిల్లాల్లో ఉన్నటువంటి రైతులు చాలా నష్టపడినారంటే, ప్రభుత్వం యీ రైతులను ఆదుకొని యీ చెరువుల మరమత్తులు కాని, యీ జీవనదులు ఆనకట్టలు సక్రమమైన పద్ధతులలో వారు చేయకుండా పోవడం మేము గ్రహించినాము. కనుక మన ప్రభుత్వం అయినా అ చెరువుల మరమ్మత్తులు పగడబందీగా చేస్తేనే యీ రైతుల బాధలు తగ్గుతాయని మనవి చేస్తున్నాను. ఆరోగ్యశాఖామాత్యులు మా నెల్లూరు జిల్లాను పర్యటించినారు. ఈ వేద ప్రజలకు వచ్చేటటువంటి చెడిపోయిన యీ ధాన్యాన్ని వండుకొని తినడంవల్ల వారికి కలరా వచ్చింది. ఆ విషయం గురించి ఆరోగ్యశాఖ మాత్యులు జిల్లా కలెక్టరుకు, ఆరోగ్య శాఖాధికారులకు ఆదేశాలు యిచ్చి వచ్చినారు. నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే 1980 వరకు యీ రైతులు తీసుకున్నటువంటిది జాతీయ బ్యాంకులో కాని ఎ. డి. బ్యాంకులలోకాని తీసుకున్న అప్పులు, పంచాయితీ ద్వారా తీసుకున్న అప్పులు ప్రభుత్వం 1986 వరకు నిలిపివేయాలని, అదేవిధంగా సన్నకారు, చిన్న రైతులకు రూ. 5,000 లు లోపు వుండే అప్పులు మాఫీ చేయాలని కోరుతున్నాను. ఈ రైతులకు సీడ్స్ దొరకడం లేదు. ప్రభుత్వ పరంగా యీ విత్తనాలు, పురుగుల మందులు సబ్సిడీ రూపములో రైతులకు సప్లయి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా హరిజన, గిరిజన వెనుకబడిన జాతులు యీ భారీ వర్షాలకు గురిఅయిన ప్రాంతాలలో వారి కుటుంబానికి 10 కిలోలు బియ్యం చొప్పున సప్లయిచేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. రైతుకు రెండవకారు పంటకు ప్రభుత్వ యంత్రాంగం సహకరించి అన్నివిధాల సీడ్స్, ఎరువులు విషయంలో కొత్త రుణాలు యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఏస్. ప్రకాశం (సూళ్ళూరుపేట) :— నెల్లూరు జిల్లాలో యీ మధ్యన కురిసిన భారీ వర్షాలవలన చాలా ఘోరమైన పరిస్థితి యేర్పడింది. ఎక్కువగా నా నియోజక వర్గం సూళ్ళూరుపేట, నాయుడుపేట తాలూకాలలో కోసిన పంట శనగ, మిరప వగైరాలు కొట్టుకొనిపోవడం జరిగింది. పంటలకు పూర్తిగా నష్టం జరిగింది. కొన్ని గ్రామాలలో పశువులయితే నేమి. గొర్రెలయితే నేమి వీటన్నిటికీ ప్రాణాపాయం జరిగింది. కాళంగి

నది, పాముల కాల్వ యీ రెండూకూడా పొంగడంవల్ల ఎగువ్రాపేటలో చెప్పుకోదగ్గ గ్రామాలు కొట్టుకొనిపోవడం జరిగింది. కాళంగి నది, పాముల కాల్వకు 14 కిలోమీటర్లు చూరాన అడ్డుకట్టగా నిర్మిస్తే సూళ్ళూరుపేట తాలూకాకు యెంతయింటి యిబ్బంది లేకుండా ఉంటుంది. హరిజనులు, గిరిజనులు అయిఉంటివారికి యిళ్లు నిర్మించడం జరిగింది. ప్రభుత్వం వారికి యేదయినా నదుపాయాయి చేస్తే బాగుంటుంది. రైతులు బ్యాంకులలో తీసుకున్న లోన్స్ తీర్చలేని ఎరిస్థితిలో ఉన్నారు. ఆ లోన్స్ మాఫీచేయడం, వెంటనే కొత్త లోన్స్ యివ్వడం, విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం సహాయం చేస్తే బాగుంటుంది. రైతులకు యిబ్బంది ఉండదు. ముఖ్యంగా పెర్రాలుల్లన దెబ్బతిన్న రోడ్లను వాయిదా రైస్ క్రింద పర్మిట్ యిచ్చి రైతులను ఆదుకోవాలి. పళ్ళిపట్టు పచ్చగడ్డి కూడా సబ్సిడీ ద్వారా సప్లయిచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇటీవల తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ దక్షిణ కోస్తాను అనుసరించి ఉధృతమైన వెనుతుఫాను, సుడిగాలియి వీచడం చూసింగా నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో సుమారు 30 సెంటీమీటర్లు భారీ వర్షం కురిసింది. మామూలుగా ఫిబ్రవరి మాసములో 10 మిల్లీమీటర్లు వర్షం కురుస్తుంది. సాధారణంగా నవంబరు మాసములో ఉండే వాతావరణ పరిస్థితులు ఫిబ్రవరి మాసములో ఉండడం అసాధారణమైన విషయం. ఆ జిల్లాలో గత 5 రోజులుగా 17—2—1984 వరకు మొత్తంమీద కురిసిన వర్షం సుమారు 300 మిల్లీమీటర్లు ఉంటుందని తెలియ జేయడం జరిగింది. గత 5 రోజులలో నెల్లూరు తాలూకాలో 221 మిల్లీమీటర్లు, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి తాలూకాలలో 300 మిల్లీమీటర్లు వర్షం ఎదింది. ఈ భారీవర్షాలు పడడం మూలంగా నాయుడుపేట, సూళ్ళూరుపేట తాలూకాలోను స్వర్ణ ముఖి, కాళంగి నదులకు వరదలు వచ్చినాయి. గూడూరు, వెంకటగిరి తాలూకాల్లోను చిన్నచిన్న ఏరులలో కూడా నీరు వెల్లువలై పారినాయి. నాయుడుపేటలో 20, వెంకట గిరిలో 5, సూళ్ళూరుపేటలో 6, గూడూరులో 2, వాకాడులో 3, రాపూరులో 1 చెరువు లకు గండ్లు పడినట్లు తెలిసింది. పల్లపు ప్రాంతాలలో నివసిస్తున్న 300 కుటుంబాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. 22,700 ఎకరాలు వరి పంట, 20 వేల ఎకరాలు చేరుశెనగ పంట సాక్షికంగా దెబ్బతిన్నది. నెల్లూరు జిల్లాలో 14.5 కోట్లమేరకు పంటలకు, ప్రభుత్వ ఆస్తులకు నష్టము జరిగినట్లు అంచనా వేయబడింది. సహాయం అందించే నిమిత్తం 60 సంచార బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతమేరకు నష్టం జరిగిందో 2-3 రోజులలో పూర్తిగా తెలుస్తుంది. నెల్లూరులో ఒకరు చనిపోయారు. ఐదుగురు వరదలల్లో చిక్కుకొని చనిపోయారు. పశు నష్టముజరిగింది చిత్తూరు, శ్రీకాళహస్తి చుట్టుప్రక్కల ప్రాంతములలో భారీ వర్షంవల్ల నీరు ఇండ్లలో

ప్రవేశించడం వల్ల వెయ్యి నివాస గృహాలు దెబ్బతిన్నాయి. సుమారు 3135 ఎకరాలు పరి, 11,785 ఎకరాలు చేరుశెనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టము సుమారు 6 కోట్లు వుండవచ్చునని అంచనా. 20,460 ఎకరాలు పరి, సుమారు 14,060 ఎకరాలు చేరుశెనగ, 3,090 ఎకరాలు జొన్నపైర్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పి. డబ్ల్యు. డి. నిర్వహణలో వున్న 8 చెరువులు, పంచాయితీ ఆధ్వర్యములో వున్న 12 చెరువులకు గండ్లు పడడం జరిగింది. పి. డబ్ల్యు. డి. ఆధ్వర్యములోని 50 చిన్నతరహా సీటిపారుదల ఏనరులు, పంచాయితీకి సంబంధించిన 42 సీటిపారుదల వనరులకు నష్టము వాటిల్లినట్లు తెలుస్తున్నది. ముంపుకు గురయిన కుటుంబాలకు సహాయకచర్యలు ఏర్పాటు చేయుటకు గాను జిల్లా పరిపాలనా యంత్రాంగము అపుడే చర్య తీసుకొంది. చిత్తూరు జిల్లాలోని వచ్చిన నష్టము మదింపుచేయుటకు, సహాయాన్ని అందించుటకు గాను 11 తాలూకా బృందాలను ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు, కందుకూరు మున్నగు ప్రాంతాలలో భారీ వర్షంవల్ల పైర్లకు నష్టము సుమారు 100 లక్షలు వుండవచ్చునని అంచనా. భారీ వర్షాలవలన నెల్లూరు జాతీయ రహదారిమీద రాకపోకలకు అంతరాయం కలగడంవల్ల సహాయక చర్యలు అమలుచేయటానికి వీలుగా బృందాలను ఏర్పాటు చేశామని నిర్మాణాల శాఖామాత్యులు శ్రీనివాసులురెడ్డిగారు అన్నారు. శ్రీనివాసులురెడ్డిగారు, కమీషనర్, వ్యవసాయశాఖ డైరెక్టరు నెల్లూరు, చిత్తూరు జిల్లాలను సందర్శించారు. వ్యవసాయ పంటలకు విపరీత నష్టము వాటిల్లడం, సన్నకారు వేద రైతులు దాగా దెబ్బతినడం జరిగింది. జిల్లా యంత్రాంగము అప్రమత్తతతో పరిస్థితిని కనిపెడుతూ వున్నారు. అత్యవసర ప్రత్యామ్నాయచర్యలు తీసుకొనడం జరుగుచున్నది. భారీ వర్షం మూలాన గ్రామాలకు వెళ్ళటానికి వీలులేనందున రానున్న రెండురోజుల లోపల పూర్తి వివరాలు తెలుస్తాయి. పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టడం జరుగుతున్నది. ఈ విషయమై కలెక్టరునుండి సవివరణమైన నివేదిక అందినవెంటనే అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు 11 మంది ఈ సభలో వరదప్రాంతములో ఏర్పడిన దారుణ పరిస్థితి గురించి తమ అందోళన వ్యక్తము చేశారు. వారిలో ఈ ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తున్నది. వారు చెప్పినట్లుగా, వెంటనే చెడిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి, విత్తనాలు సప్లయి చేయటానికి, ఋణాలను ఆపివేయటానికి, గండ్లుపడిన చెరువులను మరమ్మత్తు చేయటానికి, ఎరువులు, బియ్యం సప్లయిచేయటానికి ఏర్పాటు చేయాలన్నదానితో ప్రభుత్వము ఏకీభవిస్తున్నది. ఇదివరకు వచ్చిన ప్రాంతాలలో నష్టపోయిన ప్రజలకు ఏవిధంగా సహాయ కార్యక్రమాలు తీసుకోబడ్డాయో, అదేవిధంగా నష్టపోయిన ప్రజానీకానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకొనుటకు రంగములోకి దిగవలసిందిగా సంబంధించిన అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది.

సభ్యులు చేసిన ఆందోళనను ప్రభుత్వము గుర్తించింది. ప్రభుత్వము తక్షణమే అవసరమైన చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారు సభ్యుల ఆవేదనతో ఏకీభవించారని అన్నారు. సంతోషమే, బియ్యం తక్షణమే సహాయం చేయడంలో ఎంత విదుదల చేశారు? ఏఏ సహాయక చర్యలు చేపట్టారు? చనిపోయిన వారికి ఒక్కొక్క కుటుంబానికి ఏమి యిచ్చారు? సహాయార్థం విడుదల చేసిన మొత్తం ఎంత?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇపుడే కమిషనర్‌గారిని ఆదేశించడం జరిగింది. ఇదివరలో వరదల్లో చనిపోయిన వారికి కుటుంబానికి 2 వేల రూపాయలు, కూలిపోయిన ఇండ్లకు రు. 250లు పాక్షికంగా కూలిపోతే రు. 75 లు, బట్టలు ఇలాంటివి సదుపాయాలు సమకూర్చారు. ఇపుడు కూడా అదేవిధంగా చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి :— ప్రకాశం జిల్లా గురించి చెప్పలేదు. నెల్లూరు జిల్లా తరువాత, ప్రకాశంజిల్లా గురించి జరిగిన నష్టాలను గురించి యివ్వడం జరిగింది. అక్కడ 3 లక్షలు నష్టపువాటిల్లినట్లు మంత్రిగారు చెబుతున్నారు. పంటలుపాడై, అక్కడి రైతులు ఏడుస్తున్నారు. అక్కడ సంభవించిననష్టం అంచనా 26 కోట్లుఅని పేపర్లోకూడా వచ్చింది. తమరికి పోటోలతో సహా యివ్వడం జరిగింది. చిత్తూరు, తిరుపతిలో చేసిన సహాయ కార్యక్రమాల గురించి చెప్పారు. ప్రకాశం జిల్లా గురించి ఏమీచెప్పలేదు ప్రకాశం జిల్లాను వయొలేట్ చేసినట్లు కనబడుతున్నది, అక్కడి ఎంత నష్టము వాటిల్లిందో కలెక్టరు దగ్గర నుండి సమాచారము వచ్చిందేమో చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—నూరు లక్షలని మనవిచేశాను అధ్యక్షా, చెప్పినపుడు గౌరవ సభ్యులు లేరేమో, ప్రకాశం జిల్లాలో.....

శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి :— నష్టము అంచనా మూడు కోట్లా? మూడు లక్షలా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సభ్యులు యిచ్చిన సమాచారమును నేను తీసుకొన్నాను. వెంటనే కలెక్టరుకు పంపుతానని మనవి చేస్తున్నాను. కలెక్టరు నుండి సమాచారము రాలేదు.

శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి :— 16వ తేది పేపరులో వచ్చింది. ప్రకాశంజిల్లాకు రాకపోకల విషయంలో ఎలాంటి అటంకాలు లేవు. అలాంటప్పుడు ఇంతవరకు కలెక్టరు నుండి సమాచారము రాలేదంటే ఆశ్చర్యకంగా వుంది. మంత్రిగారి సమాధానముపై నేను తీవ్రమైన అసంతృప్తిని ప్రకటిస్తూ సభనుండి వాకౌట్ చేస్తున్నాను.

(సభ్యులు సభనుండి వెళ్ళిపోయిరి)

1-00p.m.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— సభ్యుల ఆందోళన మాకు అర్థమయింది గుర్తించాము అని మంత్రిగారు అంటున్నారు. కాని మంత్రిగారు ఏవే సహాయం అంద జేస్తున్నారనే నిర్దుష్ట సమాధానం లేదు. What is the quantity of rice released for this purpose and what is the amount of money released for this purpose? ఇపుడు నెల్లూరు జిల్లాలో ఒకాయన చనిపోయినాడు. ఇంకా 5 గురు చనిపోయినా అఫిషియల్‌గా వారిపేర్లు తెలపలేదు కాబట్టి కలెక్టరు వారి గురించి రిపోర్టు చేయలేదు. It is a fact that five more people died and some bodies are not yet recovered and identified. కలరాపల్ల ఒకతను చనిపోయాడు. తుఫానులో 5 మంది చనిపోయినపుడు వారిని అయిడెంటిపై చేయడం జరగలేదు. వారికి సహాయం అందివ్వాడానికి డబ్బు కలెక్టరుపద్ద ఉందా, తుఫానులో బాధపడ్డవారికి బియ్యం పంచడానికి జిల్లాలో బియ్యం స్టాకు ఉందాదెబ్బతిన్న కుటుంబాలకు కనీసం వారంరోజులు ఉపోధి కల్పించాలని కోరాను. దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఇప్పటికే ప్రభుత్వం ఒక ఆలోచన చేసి ఉండాలి. రేపాటికే చిత్తూరు జిల్లాలో, నెల్లూరుజిల్లాలో, ఒంగోలు జిల్లాలో ఎంత డబ్బు యిస్తున్నారు, బియ్యం యింత యిచ్చాము అనే కార్యక్రమాలు చెప్పిఉండాలి బాగుంటుంది. ఇపుడు నెల్లూరులో మార్కెటులో బియ్యం దొరకడం లేదు. మంత్రిగారిపద్ద ఏమైనా సమాధానం ఉంటే చెప్పండి. కాని యీ సంబంధిత లేజిస్లేటర్స్‌ను, రిలీఫ్ కమిషనర్‌ను, రెవెన్యూ సెక్రటరీగారిని, అగ్రికల్చరల్ డైరెక్టరు గారిని ఎంచి ఒక సమావేశము రేపో ఎల్లుండో పిలిస్తే బాగుంటుంది. When such an important issue is being discussed, the Commissioner or Director of Agriculture should have been present in the House to take our version also. అది జరగలేదు. కాబట్టి యీ సమావేశమును రేపుకాని ఎల్లుండికాని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మంత్రిగారికి యీ విషయంలో అనుభవం లేదను కుంటాను. ఇదివరకు తుఫాను వచ్చినపుడు చెరువులు కుంటలు బాగుచేయడానికి డబ్బులు యిచ్చి వారికి కావలసిన వారికి ఆ కాంట్రాక్టులు యిప్పుకున్నారు. కాని దెబ్బతిన్న రైతులకు మాత్రం ఏమీ హెల్పింగుహాండు యివ్వడం జరగలేదు. ఇక రుణాల వాయిదా విషయంలో సహాయాల విషయంలో ఉత్తర్వులు యిచ్చారు. కాని ఎంత డబ్బు జిల్లాకు కేటాయించారు, దేనికొరకు యిచ్చారో మాకు యిక్కడ తెలిస్తే మేముపోయి జిల్లాలోని ప్రజలకు సంతృప్తి కరంగా చెప్పుకోవచ్చును. ఇపుడు ఏమి ప్రభుత్వం యిస్తున్నది అదేది ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రిలీఫ్ కమీషనర్ రిపోర్టు నిన్న సాయంత్రమే యిచ్చారు. దానిమీద తీసుకోవలసిన చర్యలు గురించి కమీషనర్‌గారికి ఆదేశాలు యిచ్చాము. కమీషనర్ ఉత్తర్వులు జారీచేస్తున్నారు. ఆ ఉత్తర్వులు సభలో ఉంచుతాను.

re : Huge Loss to Agriculturists and Damage Caused to Roads Due to Heavy Rains in Nellore and Prakasam Districts.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— ఒంగోలు జిల్లాలో జరిగిన నష్టం గురించి ఫోటోలతో సహా మంత్రిగారికి యిచ్చాము. కాని మా జిల్లాలో నష్టం అంచనా వేయడానికి అధికారులు ఎవరూరాలేదు. కలెక్టరు వద్దనుంచి మంత్రిగారికి రిపోర్టు మా జిల్లాల గురించి సరిగారాలేదు. రైతులకు యిచ్చే రెమిషన్ విషయంలో ఎల్. ఎం. ఎస్. లోన్సు విషయంలో బ్యాంకువారు రైతులమీద పడుతున్నారు. ఇక చెరువులు, కుంటలు పురమ్మత్తు విషయంలో ఆదేశాలు పంపేమన్నారు. కాని శ్రీనివాసుల్‌రెడ్డిగారు మా జిల్లాలో పర్యటించి నామినేషన్ పద్ధతిద్వారా ఆ చెరువులను, కుంటలను బాగుచేయడానికి ఆర్డర్సు యిస్తున్నారు. కాని రైతుల గురించి పట్టించుకోవడంలేదు. మా ప్రభుత్వం ఏవో యిదివరకు తప్పులు చేసిందని చెబుతూ యీ తెలుగుదేశం ప్రభుత్వం కూడా కొండర్లు ద్వారా కాకుండా నామినేషన్ పద్ధతి పెట్టారు. రైతులు కుంటలు బాగుచేస్తే కాంట్రాక్టర్సుకు డబ్బు వస్తుంది కాబట్టి ఆ పనులే చేపడుతున్నారు కాని రైతుల విషయం పట్టించుకోవడంలేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇక్కడ నామినేషన్స్ ప్రశ్నకాదు. రైతులను ఆపదలో ఆదుకుంటున్నాము. ఇతర ప్రాంతాలలో తుఫాను వచ్చినపుడు, వరదలు వచ్చినపుడు ఏ విధంగా రైతులకు సహాయం జరుగుతోందో అదే విధంగా యీ నెల్లూరు, చిత్తూరు, ఒంగోలు జిల్లాల్లో కూడా చేస్తారు. ఎంత సహాయం అందజేసినది వివరాలు తరువాత సభ సమక్షంలో ఉంచుతాను.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— ఇదివరకు కొండర్లు మేము పిలిస్తే తప్పులు పట్టిన ప్రభుత్వం యిపుడు అదే పనిని నామినేషన్ ద్వారా మరమ్మత్తులు చేయిస్తున్నారంటే ఆపదలోఉన్న రైతులను ఆదుకొంటున్నామంటున్నారు. ఇది ఏమి సమాధానం? రైతులకు ఏమి సహాయం చేసారో చెపితే బాగుంటుంది.

(జవాబులేదు.)

శ్రీ ఏం. మాలకొండయ్య :— ఒంగోలు జిల్లా కందుకూరు తాలూకాలోనే 15 కోట్ల రూపాయలు వరదలపల్ల నష్టం వచ్చింది. మంత్రిగారు ప్రకాశం జిల్లాలో 3 లక్షలు రూపాయలు ఆస్థినష్టం అంటున్నారు. నేను జిల్లాలో పర్యటించి ఆ ప్రదేశములు చూసి వచ్చినపుడు పొన్నలూరు, కొండిపి, సింగరాయకొండ ప్రాంతాలలో పొగాకు, వరి, కంది జొన్న పైరులకు ఎంతో నష్టము జరిగినది. ఒక్కో గ్రామంలో జరిగిన నష్టం ప్రభుత్వ ఉద్యోగిచ్చి తెలుసుకొని యిక్కడకు రిపోర్టు పంపితే బాగుంటుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఒంగోలు జిల్లాలో జరిగిన నష్టం అంచనా నేను 100 లక్షలు అని చెప్పాను కాని 3 లక్షలు అని చెప్పలేదు.

(శ్రీ ఎం. మాలకొండయ్య :— కందుకూరు తాలూకాలో బాగా నష్టం జరిగింది. 40 వేల ఎకరాలలో పొగాకు పంట దెబ్బతింది. మొత్తం జిల్లాలో 20 కోట్లు నష్టం అయితే అందులో రూ. 15 కోట్లు కందుకూరు తాలూకాలోనే వచ్చింది. ఏ ఏ స్కీముల క్రింద ఎంత సహాయం చేస్తారో మంత్రిగారు సభలో తెలియజేయాలని కోరుతున్నాను.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను స్టేటుమెంటులో చదివింది ఒంగోలు జిల్లాలో జరిగిన నష్టం 3 లక్షల రూపాయలు కాదు. 100 లక్షల రూపాయలు అని చెప్పాను.

(శ్రీ ఏ. రామనారాయణరెడ్డి :— మంత్రిగారు సహాయం ఎంత చేసారో ఆ స్టేటు మెంటు సభలో రేపో ఎల్లుండో పెడతామంటున్నారు. మేము కొన్ని నిర్దుష్టంగా అడుగుతున్నది ఏమిటంటే ఈ రోజు చెరువులనిండా నీరుఉంది కాబట్టి ఆ నీటిని రెండవ క్రాప్‌కు అందించడానికి యీరోజే ఆర్డర్సు యిస్తారా? దానిగురించి ఎవరితో సంప్రదించవలసిన అవసరం లేదు. తరువాత ఫర్టిలైజర్స్, సీడ్స్, రైతులకు అందజేస్తారా? ఎంత అందజేస్తారు? తరువాత క్రాప్ ఇన్సూరెన్సు విషయంలో కూడా మంత్రిగారు తెలియజేయవచ్చును.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— ప్రభుత్వానికి ఒక విధానం ఉంది. కమీషనర్ ఒక నివేదిక యిచ్చారు. దానిమీద ప్రభుత్వం చర్య తీసుకుంటోంది.

Sri M. Venkaiah Naidu :— We are answerable to the people of that area. They are very much agitated. I am not accusing the Government because it has happened few days back. But seriousness of the situation. ధాన్య రవాణా విషయంలో, ఫుడ్ సప్లయి విషయంలో మంత్రిగారు స్వయంగా నిర్ణయం తీసుకోలేదు. దానికి సివిల్ సప్లయిస్‌కు సంబంధించిన మంత్రిగారు ఉండాలి. అట్లాగే రుణాలు వాయిదా విషయంలో కోఆపరేటివ్ మినిష్టరు కావాలి. కాబట్టి తత్ సంబంధమైన మంత్రులతో, సంబంధించిన రెజిస్ట్రేటర్సుతో, ఆఫీసర్సుతో ఒక మీటింగు పెడతారా? అలాచేస్తే యిప్పుడు ఆదినారాయణరెడ్డిగారు వాకౌట్‌చేసే అవకాశం ఉండేది కాదు. After the meeting, we might arrive at some conclusions. What is wrong in convening a meeting to-morrow?

Mr. Speaker :— Why can't you accept for such a meeting?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— ముందు రిపోర్టుపై తక్షణం తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వాన్ని ఒక నిర్ణయానికి రానివ్వండి.

ANNOUNCEMENTS

re : Receipts of Cut motions to the Demands for Grants for the Budget 1984–85.

Mr. Speaker :— I am to announce to the House that cut motions to the Demands for Grants for the Budget 1984–85 will be received upto 5.00 p. m. on Thursday, the 23rd February. 1984.

re : nomination of a Minister to the B. A. C.

Mr. Speaker :— I have nominated Sri Ch. Venkata Rama Jogaiah, Minister for Information and Khadi Village Industries to the Business Advisory Committee in the place of Sri N. Srinivasul Reddy, Minister for Works.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్ష, ఈనాడు, న్యూస్ టుడే విలేఖరులపై జరిగిన దౌర్జన్యం విషయంలో ఇచ్చిన నోటీసుకు మీరు అనుమతి ఇచ్చారు. అది కడప పైరింగ్ విషయంవల్ల వాయిదా పడింది. ఫ్లడ్ విషయం ఈ రోజు వచ్చింది. హోటల్స్ స్ట్రయిక్ విషయం వాయిదా పడింది. నరే పైమునిబట్టి చేయడం జరుగుతుంది,

మిస్టర్ స్పీకర్ :— వాల్ అబెన్షన్ మీదనే మెంబర్స్ గంటలకొలది మాట్లాడుతుంటే ఏం చేయాలి ?

శ్రీ ఎం, వెంకయ్యనాయుడు :— తమరు రెగ్యులేట్ చేయాలి, ఈ రకంగా పత్రికలమీద దౌర్జన్యం జరుగుతుంటే, సభా సమావేశాలు జరుగుతున్నప్పుడు సమాధానం చెప్పనక్కరలేదా ?

మిస్టర్ స్పీకర్ :— పైము లేకపోతే ఎట్లా ? చూద్దాము.

CALLING ATTENTION MATTERS

re : Enhancement of Entertainment Tax.

Sri Ch. Venkata Rama Jagaiah :— Mr. Speaker, Sir. Under the Andhra Pradesh Entertainments Tax Act, 1939 tax is levied on each payment for admission to an entertainment under sub-section (1) of section 4 and additional tax is levied under sub-section (1–A) of section 4. In order to simplify the structure of entertainment tax, the tax and additional tax on each payment for admission were merged and only the tax on the payment for admission exclusive of the amount of tax is levied as mentioned here under :

Where the payment for admission exclusive of the amount of tax	Range of percentage of tax to the net amount of admission	
	Prior to the Ordinance	Under the Ordinance
1) is less than rupee one	56.3% to 81.8%	65%
2) is not less than rupee but it is not more than ruppes two	55.4% to 69.8%	75%
3) is more than rupees two	62% to 69.3%	80%

It is therefore seen that there is marginal Increase in the rate of tax due to nationalisation of the tax structure and there is graded pattern of levy of tax on the payment for admission.

So far as the rates of admission are concerned the maximum rates of admission under different classes has been fixed on a uniform basis for different categories of local areas,

The facility of option to pay tax under compounding system under Section 5 by entering into an agreement which was provided to the theatres located in the local areas whose population does not exceed 25,000 was extended to all the theatres in the State. While doing so. the categorisation is changed over from the population basis of the local area to the status of the local, area. namely Gram Panchayat or Municipality or Corporation. In addition to the statue of the local area the different percentage have also been fixed on the basis of amenities provided by the theatres such as Air Conditioned and Air Cooled in the local areas covered by First grade, Special grade, Selection grade Municipalities and Municipal Corporations and also a classification of permanent semi-permanent and touring and temperary in local areas of Gram Panchayats. Representations have been received on some anamolies and they are under examinations.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ముందు ప్రొసీజర్ గురించి, రూల్స్ ప్రకారం ఏదో చదువుతూ పోతుంటే క్లారిటీ లేకుండా పోయే ప్రమాదముంది. మరిచ్చి గారిని డైరెక్టుగా ఇంతకుముందు ఎంత ఉండేదీ, ఇప్పుడు ఎంత, వచ్చిన [illegible]

విషయమేమిటి అనేది చెప్పమనంది. అప్పుడు మారు చెప్పదానికి ఏమైనా అభ్యంతరం ఉంటుంది.

శ్రీ సి. హెచ్. వెంకటరామ జోగయ్య :— అధ్యక్ష, ఇంతవరకు టాక్సెస్ టికెట్ బేసిస్‌మీద ఉంటూ వచ్చాయి. అవి 40 పైన నుంచీ 1.50 వరకూ ఉండే టికెట్స్ లలో 56 శాతం నుంచీ 81 శాతం వరకూ కూడా వేరే అవుతూ టాక్సెస్ చేయబడ్డాయి. అట్లాగే 1.50 దాటి రు. 3.50 వరకూ 55 శాతం నుంచీ 69 శాతం వరకూ వెళ్ళీ చేయబడింది. రు. 3.50 దాటిన టికెట్స్‌లలో 62 శాతం నుంచి 69 శాతం వరకూ వెళ్ళీ చేయబడింది. ప్రతి టికెట్‌మీద టాక్స్‌లు, అడిషనల్ టాక్స్‌లు రెండు రకాలుగా ఉంటూ వచ్చాయి. ఒక యూనిఫార్మిటీ లేకుండా, సంబంధం లేకుండా విధింపడం జరిగింది. కనుక ఒక యూనిఫార్మిటీకి తీసుకుపోస్తే బాగుంటుందని ఈ రకంగా చేయడం జరిగింది. అంతేకాక కొంత టాక్స్ ఎవేషన్‌కు కూడా తావుంది. థియేటర్ల యజమానులు అధికారులతో కుమ్మక్కై ఏదో రకంగా పన్ను ఎగవేయడం జరుగుతోంది కనుక, ఉన్న సిబ్బందితో టాక్స్ వసూలు సక్రమంగా చేయించడం కూడా కష్టం అవుతోంది కనక, ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని, అరికట్టడానికి చర్య తీసుకోవాలనే ఉద్దేశంతో క్రొత్త టాక్స్ విధానాన్ని రూపొందించడం జరిగింది. ఈ క్రొత్త విధానాన్ని రూపొందించడానికి ముఖ్య కారణాలు ఏమంటే టాక్స్ ఎవేషన్‌ను అరికట్టడం కోసమూ, అనామలీస్ లేకుండా చేయడం కోసమూ, ఒక యూనిఫార్మిటీ చేయడం కోసమూ. గ్రేడెడ్ సిస్టంలో టాక్సెస్ విధిస్తూ ఆర్డినెన్స్‌ను ఇస్యూ చేశాము. 40 పైసల నుంచీ రు. 1.50 టికెట్‌కు ప్రస్తుతం 65 శాతం పన్ను విధించడం అయింది. గతంలో 61.5 శాతం ఉండేది. రు. 1.50 దాటి రు. 3.50 టికెట్‌కు 68 శాతం ఉన్న పన్నును 75 శాతం చేశాము. అట్లాగే మనం రూ. 3.50 ఉన్నటువంటి టికెట్ తీసుకున్నట్లయితే గతంలో దానికి యావరేజ్ తీసుకుంటే 85 శాతం చేసాము. అదే టికెట్ సిస్టం మారుద్దాం అనుకున్నప్పుడు వర్సంటేజ్ సిస్టం అడాప్ట్ చేసాము. దీనికి ఆప్షన్ కూడా ఇస్తూ, మరి వారు కొంచెం ఎట్రాక్టివ్‌గా చేస్తే స్లాబ్ సిస్టమ్‌లోకి వారు కూడా రాగలిగితే అగ్రిమెంటు బేసిస్‌మీద టాక్సెస్ అవేషను తగ్గుతుంది. రెండవది సిబ్బందికి కూడా ఇబ్బంది ఏమీ ఉండదు. వచ్చేది గ్యారంటీగా రావడానికి అవకాశం ఉంటుంది అని కొన్ని కన్వెషన్సు చూసిస్తూ మరి అట్రాక్టివ్ చేయాలనే ఉద్దేశంలో స్లాబ్ సిస్టం కూడా పెట్టాము. ఈ టికెట్ సిస్టం ఉన్నటువంటిచోట ఈ పర్సంటేజ్ సిస్టం అయినా, టికెట్ సిస్టం కానీ, స్లాబ్ సిస్టంకానీ, అడాప్ట్ చేయవచ్చునని, ఏది ఇష్టం అయితే అది తీసుకోవచ్చునని ఆర్డినెన్సులు ఇస్యూ చేయడం జరిగింది, అని నేను గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. పూర్తిగా ఈ సిస్టం ఎడాప్ట్ చేయడానికి కారణం ఏమిటంటే ఒక యూనిఫార్మిటీ కోసం. ఎనామలిస్ లేకుండా చేయాలి. టాక్స్ ఎవేషన్ లేకుండా చేయాలని, ఈ మూడు కారణాలు ఈ విధంగా చేయడం జరిగిందనిచెప్పి మనవి చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఇప్పుడు మంత్రిగారు లెక్కలతో వివరంగా చెప్పిన తరువాత ఈ రేట్లు అర్థమయ్యాయి. అయితే మంత్రిగారు చెప్పినది సెక్ష్ కాంట్రడిక్టరీగా ఉన్నది. ఆప్షన్ ఇచ్చి టికెట్ పద్ధతి కావాలా, స్లాబ్ పద్ధతి కావాలాఅని. టాక్సెస్ అసెషను ఆ విధంగా పెడితే 61 శాతం నుంచి 65 శాతంచేస్తే వాళు అప్పుడూ టికెట్ రుంచదు, ఇప్పుడూ టికెట్ కట్‌చేయడు. వాట్ ఈజ్ ది ఆల్టర్నేటివ్. మనము ఏమిచేయాలి. రెండవది. స్లాబ్ రేటు ఇచ్చేటప్పుడు చునము రాష్ట్రంలో ఉన్నటువంటి వేరువేరు ప్రాంతాలలో అంతకుముందు ఉన్న కరప్షన్సు, లోకల్ రెస్పాన్సు బట్టి స్లాబ్ పద్ధతి పెట్టారు. ఆయితే ఆయా ఏరియాలకు ఆ విధంగా పెడితే బాగా కరప్షన్సు పెరిగే విధానంగా వుంది. రాష్ట్రంయొక్క రెవిన్యూ నఫర్ అయ్యే ప్రమాదము వుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పనరులను పెంచడం కోసం ఈ ప్రయత్నం చేశారా ? లేక పేపర్లో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వచ్చిన విషయాల ప్రకాశం ఈ సినిమా థియేటర్లు కట్టినవాళ్లు నష్టపోయి, బాధపడి, ఆఖరికి వాళ్ల భార్యలయొక్క మంగళసూత్రాలను కూడా తాకట్టుపెట్టుకుని సినిమాహాళ్లు నడుపుతున్నారు. వాళ్ల కష్టాలు గుర్తించి మేము ఇచ్చామని చెప్పారు. ఈ రోజువరకు గవర్నమెంటు కానీ నమాచార శాఖామంత్రిగా పనిచేస్తున్న వినోద శాఖామంత్రిగారుగానీ దానిని ఖండించలేదు. అంటే మంత్రిగారు ఇంకొక మాట చెప్పారు. అసలు భరించగలరా ప్రజలు అంటే, ఎందుకు భరించలేరు, బ్లాక్ మార్కెటులో కొంటున్నారని అందుకే అది చేయడం జరిగిందని. అని చెప్పి టికెట్‌ధర పెంచడం అయిందని. ఇక్కడ బ్లాక్ మార్కెటు ఉంటే అక్కడ దానిని భరించగలరని ఉద్దేశం. చక్కెర బ్లాక్ మార్కెటు వుంది. కిరోసిన్ బ్లాక్‌మార్కెటు వున్నది. వీటివల్ల ఎక్కువ నఫర్ అయ్యే అవకాశం వుంది. ఇది డబ్బు ఇన్నవాళ్ళకూ ఉంది. లేనివాళ్ళకూ ఉన్నది. ఇవ్వాళ ప్రజలకు సినిమా ఎంటర్‌టెయినుమెంటు. ఈ సినిమా అనేది ప్రజల జీవితంలో ఒకభాగం అయిపోయింది. జనానికి ఏమీ తోచకపోతే, ఏమీ చేయలేకపోతే ఉన్న బాధను తగ్గించుకోవడానికి రిలీఫ్ కోసమని ఎంటర్‌టెయిను మెంటు కోసం ఈ సినిమాకు వెళుతున్నారు. ఈ దేశంలో ఉండేది సులభంగా రెండు విషయాలు. ఒకటి సినిమా చూడడం. రెండవది పిల్లకాయలను పుట్టించడం. దీనికి పెద్ద ఖర్చు ఉండదు. జనాభా విపరీతంగా పెరిగిపోతోంది. దానిని ఎలాగూ కంట్రోల్ చేయలేక పోతున్నాము. దానివి నియంత్రణ చేయలేక పోతున్నాము. సినిమాలకు వెళ్లే వాళ్లను కూడా తగ్గించాలని మంత్రిగారి అభిప్రాయమా ? కొత్త ఎనామలీస్ ప్రవేశ పెట్టినందువల్ల జరగడంలేదా ? ఇంకా ఇవన్నీ పెట్టిన తరువాత కూడా టాక్స్ ఆదేశను ఎక్కువ అయింది. ఎనామలీస్ రేట్లు పెట్టిన తరువాత కూడా ఎవరిఇష్టం వచ్చినట్లువారు నడుపుతున్నారు. ఎవరి ఇష్టంవచ్చిన రేట్లు వాళ్లు పెడుతున్నారు.

శ్రీ చేగొండి వెంకటరామ జోగయ్య :— అధ్యక్ష, వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లుగా ఈ టికెట్లు పెంచడం అన్నది ప్రజలందరిమీద అది అదనము అయినటు

పంటిది. భారము వేస్తున్నామని తెలిసి కూడా మరి మునిసిపాలిటీస్, పంచాయతీల ఆదాయాలు తక్కువగా ఉండడంవల్ల వాళ్ల ఆదాయాలను ఏ పరిస్థితుల్లోనూ పెంచకపోతే, వారి పరిస్థితి రోజు రోజుకు క్షీణించే విధంగా ఉన్నందువల్ల తప్పనిసరిగా పేయవలసి వచ్చింది. మరి ఆ రకంగా ఇది ప్రభుత్వానికి సుమారు 15 నుంచి 20 కోట్ల రూపాయల వరకు ఆదాయం ఇస్తుందని అంచనా వేయడం జరిగింది. దీనిలో నూటికి 90 శాతం స్థానిక సంస్థలకు, మునిసిపాలిటీలకు, పంచాయతీలకు మాత్రమే చేరతాయి. మిగతా దానిలో 7 శాతం ఎంటర్‌టెయినుమెంటుకు సంబంధించిగానీ సినిమా ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటుకు గానీ, కల్చరల్ ఆక్టివిటీస్‌కు సంబంధించకానీ ఖర్చుపెట్టడం జరుగుతున్నది. ఎక్స్‌చెకరుకు వచ్చేది కేవలం 3 శాతం. అందుకని మునిసిపాలిటీలయొక్క ఆదాయం దృష్టిలో పెట్టుకుని, ఆది పెంచాలని గవర్నమెంటు ఫీల్ అయినప్పుడు మరి ప్రజలమీద కొంత అదనపు భారమే అయినా, తప్పనిసరి పరిస్థితిలో టాక్స్ పెంచవలసి వచ్చింది. ఇకపోతే ఈ పెంచడంలో ఈ అనామలీస్ నదురుబాటు ఎక్కువగా ఉంటాయనే దృక్పథం వెంకయ్య నాయుడుగారు ఈ పర్సంటేజ్ ఆప్షన్స్‌లో పెట్టారుకదా, దీనివల్ల మాత్రం బ్లాక్‌మార్కెటు పెరగదా, లేకపోతే టాక్స్ అవేషన్ లేకుండా ఉంటుందా అని ప్రశ్నించారు. మరి ఈ మధ్యన అసలు మేము పెట్టింది లీగల్‌గా ఆలోచించి, వాళ్లకు ఆప్షన్ ఇవ్వవలసిన అవసరం ఉందని. కోర్టు అంతకు ముందు ఇచ్చిన జడ్జిమెంటు ప్రకారంగానే ఇచ్చాము. చార్జింగ్ సెక్షన్ పెట్టి ఆల్టర్నేటివ్‌గా కాంపౌండింగ్ సిస్టమ్ ఏమైనా పెరుగుతుందనీ అధికారికంగా చేయవలసిన అవసరం ఉందని లీగల్ ఒపీనియన్ క్రింద, చార్జింగ్ సిస్టం క్రింది టాక్సెస్ పెంచడం జరిగింది. మేము చూపించిన 80 శాతం గానీ, 75 శాతం గానీ, 60 శాతంగానీ ఆది నిజంగా నిక్కచ్చిగా కట్టగలిగితే ఆది స్లాబ్ కానివ్వండి చార్జింగ్ కానివ్వడి ఎక్కువ పేమెంటు చేయవలసిన అవసరం ఉన్నది, డిస్ట్రిబ్యూటరు ఈ స్లాబ్ సిస్టం ఒప్పుకోవడం జరిగింది. ఆర్డినెన్సు ఇష్యూచేసిన తరువాత స్లాబ్ సిస్టం పదిలివేసి పర్సంటేజ్ సిస్టం ఎక్కువగా ప్రిఫర్ చేసారు. మరి దానిలో వారి ఉద్దేశం ఏమిటో తెలియదు. అందుకని ప్రభుత్వం ఇది ఎట్లాగైనాసరే స్లాబ్ సిస్టం తీసుకురావాలనే ఉద్దేశంతో ఇది సరిచేయాలని, ఈ అవేషన్ అరికట్టాలనేటటువంటి ఉద్దేశంతో ప్రభుత్వం దృఢ నిర్ణయంతో ఉన్నది. బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంలో వెంకయ్యనాయుడుగారు చెప్పినమాట దృష్టిలో పెట్టుకుని ఏదయితే బాగుంటుందో ఆలోచించి చేయవలసిన అవసరము ఉందనీ, ఆ విధంగా చేస్తానని చెపుతున్నాను,

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు టాక్సెస్ అవేషను తగ్గిపోతుంది. అనామలీస్ తగ్గిస్తామనే ఉద్దేశ్యంతో ఈ ఆర్డినెన్సు తెచ్చామని చెపు

తున్నారు. ఎపేషనయితే లాడబుల్. దీనివల్ల ఎనామలీస్ ఎక్కువ అయ్యాయి. ఈ ఆర్డినెన్సును బిల్లు చేయడానికి రూ సెషను లోపల పెడతారా? రూ సెషను లోపల రూ అనామలీస్ తీసి పెడితే బాగుంటుంది. మన రాష్ట్రంలో తీసుకుంటే 2052 థియేటర్లు ఉన్నాయి. ఎక్కువ థియేటర్లు ఉన్నది మన రాష్ట్రంలోనే. మరి టాక్సెస్ విషయం చూసుకుంటే మన రాష్ట్రం లోపల రూ ఆర్డినెన్సుతో టాక్సెసు మిగతా రాష్ట్రాలకంటే చాలా ఎక్కువ. తమిళనాడుతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో చాలా ఎక్కువగా రూ ఆర్డినెన్స్ ద్వారా పెట్టడం జరిగింది. అనామలీస్ విషయంలో ఆరు కేటగిరీస్ క్రింద ఆర్డినెన్స్ డివైడ్ చేసారు. అవి గ్రామ పంచాయితీ, థర్డ్‌గ్రేడ్ మునిసిపాలిటీ, సెకెండ్ గ్రేడ్ మునిసిపాలిటీ, ఫస్ట్‌గ్రేడ్, స్పెషల్‌గ్రేడ్ మరియు కార్పొరేషన్ అని డివైడ్‌చేశారు. జనగామ్ మునిసిపాలిటీ జనాభా 70 వేలు వుంది. అది థర్డ్‌గ్రేడ్ మునిసిపాలిటీ. కాని ఇంక నారాయణ్‌పేట మునిసిపాలిటీ జనాభా 27,000. 70 వేలు జనాభావున్న జనగామ్ మునిసిపాలిటీకూడా వారానికి రూ. 3,360/- స్లాబ్ రేటుతో కట్టవలసి వస్తున్నది. 27 వేల జనాభావున్న వాళ్ళుకూడా అంతే కట్టాలంటే ఇదెక్కడి న్యాయం? 25 షోస్ పెట్టారు. 21 షోష్ తీసివేసి అక్చువల్‌గా పాపులేషన్ బేసిస్‌మీద కాని, లేకపోతే 17 షోస్ క్రింద రెడ్యూస్‌చేసి పెడితే తప్ప రూ అనామలీస్ పరిష్కారం చేయడానికి వీలుకాదు. మరి పంచాయితీ, మునిసిపాలిటీ మధ్యకూడా ఒక అనామలీస్ వస్తుంది. ఇప్పుడు నారాయణ్‌పేట మునిసిపాలిటీ వుంది. దీనిలో జనాభా 27,000 వనపర్తి మేజర్ పంచాయితీ దీనిలో 28,500 జనాభా వున్నది. సినిమాహాల్స్ సంఖ్యకూడా ఎక్కువ. వనపర్తివాళ్ళు ఈ స్లాబ్ రేటుమీద 14 షోస్ వారానికి రూ. 2,100 టాక్స్‌కట్టవలసి వస్తున్నది. తక్కువ జనాభా వున్నచోట 21 షోస్‌కు రూ. 3,360 కట్టవలసివస్తున్నది. దీనిలో లోకల్ బాడీస్ మీద ఏవిధంగా ఎఫెక్ట్ అవుతుందంటే నారాయణపేట సినిమాథియేటర్ వాళ్ళు మాకు నష్టం వస్తున్నది. మేము క్లోజ్ డవున్ చేసుకుంటాము అంటున్నారు. నష్టంతో వాళ్ళు బంద్‌చేస్తే లోకల్ బాడీస్‌కు వచ్చేటటువంటి పర్మన్‌టేజ్ టాక్స్ కూడా రాదు, ఈ రోజులలో వాళ్ళకు ఎక్కువ ఆదాయం ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్‌వల్ల వస్తున్నది. ఈ అనామలీస్‌ను మీరు చక్కచేయకపోతే విపరీతమైన పరిణామాలకు దారితీస్తుంది. అందువల్ల ఈ పంచాయితీలకు, మునిసిపాలిటీలకు వున్నటువంటి అనామలీస్‌ను తొలగించాలి. either on the basis of population or an the basis of 17 shows లేకపోతే మునిసిపాలిటీలో వుంటే థియేటర్స్ నడవవు. రేపు బిల్లులో అయినా ఈ విషయాల్ని రెక్టిపై చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట రాపుజోగయ్య :— గౌరవ సభ్యులు చెప్పినది దృష్టిలో ుని, రేపు బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ఈ అనామలీస్ లేకుండా చేయడానికి ర్పుంచేస్తాను.

Mr. Speaker :— The House is adjourned till 8-30 a. m. 1-32p.m. ›rrow.

(The House then adjourned to meet against 8-30 a. m.
on Tuesday, the 21st February. 1984).